నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం ఏప్రిల్ 4, 2025

హెచ్‌సీయూ భూములను పరిరక్షించండి

మరోసారి పార్లమెంటులో గలమెత్తిన :ఎంపీ రవిచంద్ర

నవతెలంగాణ-వరంగల్



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర విలువైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతం కాకుండా,వాటి పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్య సభ సభ్యులు వద్ది రాజు రవి చంద్ర అన్నారు.గచ్చిబౌలి వద్ద నెలకొన్న కేంద్రీయ విశ్వవిద్యాలయానికి ఉన్న భూముల్లో 400 ఎకరాలను వేలం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిలువరించాల్సిందిగా విలువైన ఈ భూములను పరిరక్షించాల్సిన అవసరం గురించి రాజ్యసభలో మాట్లాడిన ఎంపీ రవిచంద్ర, బుధవారం సహచర ఎంపీలు, బీఆర్ఎస్ నాయకులతో పాటు సంబంధిత శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. ఆ సందర్భంలో ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో యూనివర్సిటీ భూముల అంశాన్ని తిరిగి లేవనెత్తారు.

సుభద్రాదేవి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ఏనుగల్ గ్రామంలో వరంగల్ ఏఎంసి మార్కెట్ మాజీ చైర్మన్ తక్కల పల్లి నారాయణరావు, బీఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయ కులు భాస్కర్ రావు, వరద రాజేశ్వర రావు తల్లి ఇటీవల మర ణించగా గురువారం వారిని ఎమ్మెల్సీ తక్కల పల్లి రవీందం రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో వరంగల్ ఏఎంసీ మాజీ డైరెక్టర్ బోయిన పల్లి యుగంధర్‌రావు, మాజీ సర్పంచ్ సంధ్యారాణి నర్సింగం, మాజీ ఉప సర్పంచ్ గుండారపు సతీష్ రావు,బిఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు మాసాని వెంకట్ పాల్గొన్నారు.





వృద్ధురాలని నమ్మించి రూ.3లక్షలతో పరార్

విచారణ చేపట్టిన వర్ధన్నపేట పోలీసులు

నవతెలంగాణ-వర్ధన్నపేట

సినీ పక్కీలో బ్యాంకులో కాపు కాసి రూ. 3లక్షలతో పరార్ పరారయ్యాడు ఓ మోసగాడు. వర్ధన్నపేట పోలీసులు బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. నందనం భారతమ్మ ఇంటి అవసర నిమిత్తం రెండు లక్షల లోన్‌తో పాటు లక్ష రూపాయలు బ్యాంకులో జమ చేసిన మొత్తం మూడు లక్షల రూపాయలు డ్రా చేయడానికి ఉదయం వర్ధన్నపేట ఎస్బిఐ బ్యాంకుకు చేరుకున్నారు. సర్వర్ డౌన్ ఉందని అధికారులు చెప్పడంతో మధ్యాహ్నా వరకు అక్కడే వేచి ఉంది. రెండు గంటల సమయంలో నగదు తీసుకుని బ్యాగులో పెట్టుకుని బ్యాంకు బయటకు వచ్చి ఆటో కోసం ఎదురు చూస్తున్న సమయంలో ఇంతలో మోసగాడు ఎక్కడికి వెళ్లాలి అమ్మ నేను అటే వెళ్తున్న మీ ఇంటి వద్ద దింపుతా అని నమ్మబలికి ద్విచక్ర వాహనం ఎక్కింది. వర్ధన్నపేట ఎస్బిఐ బ్యాంకు నుండి జఫర్గడ్ రోడ్డు వైపు వెళ్లగానే వృద్ధురాలి ఇంటి గల్లి వద్ద ఆప మని అనగా ఆపకుండా బైకు వేగంతో వెళ్లగా అనుమానం వచ్చిన వృద్ధురాలు లబోది ఇవ్వమనగా కొంత దూరం వెళ్లాక బైక్ ఆపారు. అంతలో నందనం భారతమ్మ బైక్ దిగి బ్యాగు పట్టుకుని క్రమంలో బ్యాగు పట్టుకొని బైక్‌పై వేగంగా పరారయ్యాడు. చుట్టుపక్కల వారు వెంబడించినప్పటికీ ఫలితం లేక పోయింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు గురువారం వర్ధన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు సిసి పుటేజీలను పరిశీలించి నిందితున్ని పట్టుకునే పనిలో పడ్డారు. వర్ధన్నపేట సీఐ శ్రీనివాసరావు ఎస్ఐ చందర్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



ట్రస్మా పర్వతగిరి ఆధ్వర్యంలో నవోదయ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు గ్రామానికి చెందిన శ్రీ సాయి విద్యాలయం విద్యార్థి భూక్య తిరుపతి (హాల్ టికెట్ నెంబర్ 3635007)ఇటీవల విడుదలైన నవోదయ ఫలితాలలో జవహర్ నవోదయ స్కూల్ వరంగల్ నందు సీటు సాధించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ గడ్డం వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్మా వరంగల్ జిల్లా అధ్యక్షులు చల్లా నాగార్జునరెడ్డి అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి విద్యాలయం కరస్పాండెంట్ వర్ధన్నపేట ముఖ్య సలహాదారులు గడ్డం వెంకటేశ్వర్లు, ట్రస్మా జిల్లా సహాయ కార్యదర్శి కోడూరు అశోక్ కుమార్, వర్ధన్నపేట జోన్ ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి హరికుమార్ పాల్గొన్నారు.



పేదల సంక్షేమమే ప్రజాప్రభుత్వ ధ్యేయం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. రాష్ట్రంలో ప్రతిపేదవాడు సన్నబియ్యం తినాలానే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేసిన సన్న బియ్యం పథకం కార్యక్రమంలో బాగంగా గురువారం మండలంలోని చింత నెక్కొండ, ఏనుగల్, దౌలత్ నగర్ గ్రామాల్లో పేదలకు సన్న బియ్యం పథకాన్ని ఆయన ప్రారంభించి అందజేశారు.అనంతరం శ్రీనివాస్‌నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ టి వెంకటస్వామి,ఎంపిడిఓ శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్,జిల్లా నాయకురాలు తొర్రి పద్మయాదవ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మాసాని సువర్ణ,నాయకులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయ ఆదాయ లెక్కలపై కమిటీల నాన్చుడు ధోరణి

ఆలయాన్ని అభివృద్ధి చేయాలని గ్రామస్తుల విజ్ఞప్తి

నవతెలంగాణ-వర్ధన్నపేట

మండలంలోని కట్ర్యాల గ్రామంలో కొలువై ఉన్న శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవుని కళ్యాణం, పట్నాలు ఒగ్గు పూజారులచే నిర్వహిస్తారు. 2025 సంక్రాంతి కూడా జాతరతో పాటు గతం నుండి లెక్కలు ఇంకా స్పష్టత రాలేదని పలువురు ఆరోపిస్తున్నారు. గడచిన పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం చేత బీఆర్ఎస్ నాయకులే కమిటీ అధ్యక్షునిగా కొనసాగినారు. కానీ ఆలయానికి సంబంధించిన లెక్కలు గ్రామానికి, గ్రామ ప్రజలకు తెలియ పరచలేదు. గత సంవత్సరం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామంలోని కాంగ్రెస్ పెద్దలు కమిటీ కోసం ఎమ్మెల్యే దగ్గర కుస్తీ పడి బీఆర్ఎస్ నాయకులతో గొడవపడి కాంగ్రెస్ పార్టీ నాయకున్ని కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకొని కాంగ్రెస్ నాయకులు కమిటీ సభ్యులుగా రెండు సంవత్సరాల నుండి కొనసాగుతున్నారు. వారు కూడా ఆలయానికి సంబంధించిన లెక్కలు వివరాలు ఎవరు స్పష్టత చేయలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కనీసం ఈ సంవత్సరం ఒగ్గు పూజారులకు ఇచ్చే వాటా విషయంలో సైతం స్పష్టత లేకుండా వారికిచ్చే వాటా మొత్తం కూడా ఇవ్వలేదనే ఆరోపణ వెలువత్తాయి. దేవుని సొమ్మును ఆలయ అభివృద్ధికి ఖర్చు చేసే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు,భక్తులు వేడుకుంటున్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని తోపనపల్లి గ్రామానికి చెందిన కాయితోజు విజేందర్‌కు చెందిన పాడి గేదె విద్యుత్ షాక్‌తో మృతి చెందింది.తన వ్యవసాయ బావి వద్ద నుంచి ఇంటికి వెళ్లుచుండగా మార్గమధ్యంలో ప్రమాదవశాత్తు కరెంట్ తీగలు తెగి గేదెపై పడటంతో చనిపోయిందని బాధితుడు విజేందర్ తెలిపారు. చనిపోయిన గేదె విలువ రూ.50వేల వరకూ ఉంటుందని వాపోయారు. స్థానిక డాక్టర్ రాంమోహన్, గోపాలమిత్ర రాంరాజ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి రైతును ఓదార్చారు.

'నాలా' పూడ్చివేత..

కబ్జా చేసి వేబ్రిడ్జి నిర్మాణం..
సర్వే చేసి..చర్యలకు వెనకడుగు..
అధికారుల ఉదాసీనతా..పొంచి ఉన్న ముంపు..

నవతెలంగాణ-నర్సంపేట



వరద కాల్వలు (నాలా) ఎక్కడిక్కడా ఆక్రమణకు గురైతున్నాయి..కబ్జా చేసి దర్జాగా నిర్మాణాలు చేస్తున్న అధికారులు చర్యలకు వెనకడుగు వేస్తున్నారు. పట్టణంలో మూత పడుతున్న వరద కాల్వలతో ప్రతి యేటా వర్ష కాలంలో ముంపు భారిన పడి జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని ద్వారకపేట బైపాస్ రోడ్డులో ఎంఎఆర్ ఫంక్షన్ హాల్ ప్రాంతంలో కుమ్మరికుంట వరద కాల్వను కబ్జా చేశారు. కుమ్మరికుంట మత్తడి నుంచి దాదాపు 2 కిలో మీటర్ల పొడువున 33 అడుగుల వెడల్పు కలిగిన నాలా నుంచి వరద ప్రవాహం బైపాస్ రోడ్డులోని కల్వర్టు కింది భాగం నుంచి వెళ్తుతుంది. బైపాస్ రోడ్డు పక్కన సర్వే నెంబర్ 253, 254 పరిధిలోని నాలాను ఆక్రమించి వేబ్రిడ్జి నిర్మాణం చేశారు. ఇటీవల కల్వర్టుకు ముందు భాగంలో మరో వ్యక్తి వరద కాల్వను మట్టితో పూడ్చేసి



తన స్థలంలోకి కలుపుకున్నాడు. ఆక్రమించి వేబ్రిడ్జి నిర్మాణం చేయడంపై పత్రికలలో కథనాలు వచ్చాయి.. ద్వారకపేట గ్రామస్తులు తహసిల్దార్ నుంచి కలెక్టర్, మరో వైపు ఇరిగేషన్, మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా ఆక్రమించిన వ్యక్తి వేబ్రిడ్జి నిర్మాణం చేసి నిర్వహిస్తున్నాడు. ఇటివల రెవిన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారుల బృందం సర్వే చేసి హద్దులను కేటాయించింది. అసలు నిర్మాణాలు ఉన్న ప్రదేశంలో మాత్రం హద్దులు రాళ్ళ పాతకుండా వొదిలేశారు. ఓ ఇద్దరి వ్యక్తుల నడుమ నెలకొన్న పంచాయతీ, శ్మశానవాటిక రోడ్డు వివాదం కారణం చూపుతూ అధికారులు చేతిలెత్తేసినట్లు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. పలుకుబడిన వ్యక్తుల ఒత్తిడికి తలొగ్గి నాలా ఆక్రమణలను అరికట్టే చర్యలు చేపట్టకుండా వొదిలేసినట్లు తెల్సుతుంది. దీంతో మరికొందరు నాలా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటివల కుమ్మరికుంట వరద కాల్వ కల్వర్టుకు ముందు ఏకంగా మట్టి పోసి ఓ వ్యక్తి ఆక్రమించేశాడు. మార్కెట్‌లో ఈ స్థలాన్ని అమ్మకానికి కూడా సిద్దపడుతున్నట్లు తెల్సుతుంది. రోజంటికీ మూత పడిన వరద కాల్వతో కుమ్మరికుంట కింద ఉన్న పంట పొలాలు, సమీపంలోని ఇండ్లకు వరద ముంపు పొంచి ఉందనే ఆందోళన ఈ ప్రాంత రైతులను, గృహవాసులను పీడిస్తుంది. మరో రెండు మాసాల్లో వచ్చే వర్షాలతో ముంపు తీవ్రత సమస్య తీవ్రంగా మారే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైనా రెవిన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు స్పందించి వరద కాల్వపై అక్రమ నిర్మాణాలను తొలగించి, పూడ్చిన మట్టిని తొలగించే చర్యలు చేపట్టాలని కుమ్మరికుంట రైతులు, ద్వారకపేట ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్నారు.

ఆశాలకు బకాయి పారితోషికాలు చెల్లించాలి

ఆశా యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా ఆశాలకు గత మూడు సంవత్స రాల నుండి బకాయి ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో, టిబి క్యూర్ పారితోషికాలు చెల్లించాలని సీఐటీ యూ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖా కార్యాల యం ముట్టడి కార్యక్రమం చేపట్టారు.ఈ ముట్టడి కార్యక్రమానికి ఆశా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చినగారి రాణి, సీనపెల్లి చైతన్య అధ్యక్షత వహించగా ఆశా వర్కర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి మాట్లాడుతూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఆశా కార్యకర్తలు మాతా శిశు మరణా లు తగ్గించడం, ప్రజలకు ఆరోగ్య సంరక్షణా సూచ నలు సలహాలు ఇవ్వడంతో పాటుగా క్షయ, లెప్రసీ నివారణా, పల్స్ పోలియో కార్యక్రమంలో ముం దుండి అంకిత భావంతో పనిచేస్తున్నారన్నారు. ఆశాల చేత ప్రభుత్వం లెప్రసీ, పల్స్ పోలియో, టిబి నివారణ, కార్యక్రమాలకు సంబంధించి గత మూడు ఏళ్లుగా పని చేయించుకొని న్యాయంగా ఇవ్వాల్సిన పారితోషికాలు ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేపించుకుంటుందన్నారు. పలు దఫాలుగా బకాయి పారితోషికాలు చెల్లించాలని డీఎంహెచ్ఓకి వినతిపత్రాలు ఇచ్చామని అయినా సమస్య పరిష్కారం కానందున గత్యంతరం లేక ముట్టడి కార్యక్రమం చేపట్టామని తెలిపారు. సుమారు రెండు గంటలపాటు ఆఫీసు ముట్టడిం చాక సూపరింటెండెంట్ అనిల్, డిపిహెచ్ఎన్ఓ జ్ఞాన సుందరి ఆశాల వద్దకు వచ్చి వినతిపత్రం స్వీకరించి పెండింగ్ పారితోషికాల ఫైల్ కలెక్టరు టేబుల్ మీద ఉందని, కలెక్టరు అప్రూవ్ చేయగానే చెల్లిస్తామని హామి ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఆశా యూనియన్ కోశాధికారి సుజాత, ఉష, పద్మ, అన్నపూర్ణ, స్వరూప, శోభ రజిని, సుజాత, రత్నకుమారి, రజిత, రమ మల్లీశ్వరి, రాజేశ్వరి, సులోచన పాల్గొన్నారు.

మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి

డిపిఓకు సమ్మె నోటీస్ అందజేత

నవతెలంగాణ-వరంగల్



తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బుదాసి అశోక అధ్యక్షతన జిల్లా పంచాయతీ అధికారి కల్పనకు రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా సమ్మె నోటీసు అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా హాజరైన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత ఐదు ఏళ్ళు గా గత ప్రభుత్వం తీసుకొచ్చిన మల్టీ పర్పస్ వర్కర్ విధానం నెంబర్ 51 ద్వారా పంచాయతీ సిబ్బందిని నీళ్ల పెట్టేవాడు కాలువ తీయాలి కాలువ తీసేవాడు కరెంటు స్తంభం ఎక్కాలి కరెంటు స్తంభం ఎక్కేవాడు ట్రాక్టర్ నడపాలనీ ఆనేక విధాలుగా అందరూ అన్ని పనులు చేయాలని నిబంధన ద్వారా నైపుణ్యం లేని పనులు చేయడం వల్ల అనేకమంది చనిపోవడం జరిగినదన్నారు. 90 శాతం ఇందులో పని చేసేవారు దళితులని వీరు బానిసలుగా ఉండాలని మెడకు ఉరితాడుగా బిగింపబడే ఈ జీవో 51 గత ప్రభుత్వం ఈ విధానం తీసుకొచ్చిందని వెంటనే ఈ 51 జీవో ని సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి గ్రీన్ ద్వారా వేతనాలు చెల్లిస్తానని జనవరిలో చెప్పినప్పటికీ మార్చి పూర్తయిన కూడా అమలు గాని పరిస్థితి ఉంది రాష్ట్రంలో దాదాపు 6000 మంది ఆన్లైన్లో నమోదు కాని సిబ్బంది ఉన్నారని, వాళ్ళకి వేతనాలు లేని పరిస్థితి ఉందన్నారు. ప్రతి నెల వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా ఇవ్వాలని జీవో నెంబర్ 51 సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కారోబార్ , బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పి ఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరుతూ సమ్మెకు వెళుతున్నామని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం యూనియన్ నాయ కులతో చర్చలు జరిపి స్వయంగా ముఖ్యమంత్రి చొరవచూపి, డిమాండ్లపైచర్చించి న్యాయం చేయాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 19 తర్వాత నిరవధిక సమ్మెకు వెళుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టపాక రాజేందర్, గుగులోతు గోపి, కొమ్ముల రాంబాబు, కొంగర సదయ్య పాల్గొన్నారు.

సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మడం నిలిపివేయాలి

విద్యార్థులపై పోలీసుల నిర్బంధం ఆపాలి

నవతెలంగాణ-నర్సంపేట



సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మడం నిలిపివేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ అమరవీరుల స్తూపం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణకై పోరాటం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి నాయకులను, సీపీఐ(ఎం) నాయకులను ఎక్కిడిక్కడ అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా పోరాటాలు, నాయకులపై నిర్బంధం పెరిగిందన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ అనేక మాయమాటలు చెప్పారని అధికారంలోకి వచ్చాక కిందటి బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన పద్ధతిలోనే వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ మనుగడ కోసం భూములను అమ్ముకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాలు భూమిని ప్రభుత్వ వెనక్కి తీసుకొని అమ్మకం చేయడం సరైందికాదన్నారు. యూనివర్సిటీ అభివృద్ధి కోసం ఇట్టి భూమిని వినియోగించాలన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో కొద్ది రోజులుగా చేపడుతున్న పోరాడుతుండగా పోలీసులు క్యాంపస్‌లో బుల్డోజర్‌లను ప్రయోగించడం అమానుషమన్నారు. పోలీసు స్టేషన్‌లో నిర్బంధించిన విద్యార్థులను వెంటనే విడుదల చేసి కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన పోరాటాలు తీవ్రతరం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, నాయకులు గడ్డమీద బాలకృష్ణ, కందికొండ రాజు, ఇప్ప సతీష్, బుర్రి ఆంజనేయులు, హన్మకొండ సంజీవ, కలకోట అనిల్, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, గణిపాక ఇంద్ర, యాకలక్ష్మీ లక్కరాజు, ఐటీపాముల వెంకన్న, పైస గణేస్, నాగరాజు, నర్సింహరాములు, ఎల్లయ్య, వీరన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ సారయ్య

నవతెలంగాణ కాశిబుగ్గ



వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని లబ్దిదారులకు గురువారం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ సారయ్య మాట్లాడుతూ వివిధ అనారోగ్య కారణాలవల్ల ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న పేద ప్రజలకు వైద్య ఖర్చుల సహాయ నిమిత్తం నియోజకవర్గంలోని మొత్తం 14మంది లబ్దిదారులకు రూ. 7లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మంది పేదలు లబ్ది పొందుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమన్ కాంగ్రెస్ నాయకులు గోరంటాల రాజు, బిల్ల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



యూనివర్సిటీ భూములను అమ్మే ఆలోచన విరమించుకోవాలి

- విద్యార్థులపై పోలీసు నిర్బంధం ఆపాలి
-సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు రత్నమాల

నవతెలంగాణ కాశిబుగ్గ

సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మే ఆలోచనను ప్రభుత్వం విరమించు కోవాలని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కమిటీ సభ్యురాలు నలిగంటి రత్నమాల అన్నారు. గురువారం సీపీఐ(ఎం) ఖిలా వరంగల్, రంగశాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శంభునిపేట జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు నలిగంటి రత్నమాల మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం పోరాటం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడానికి తీవ్రంగా ఖండించారు. విద్యార్థులను అరెస్టు చేయడం పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం, కొంతమంది విద్యార్థులను రిమాండ్ చేయడం సిగ్గుమాలిన చర్య అని, ఈ రకమైన పద్ధతులలో ఇబ్బందులకు గురి చేయడం ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం యూనివర్సిటీ భూముల అమ్మే ప్రయత్నాన్ని విరమించాలని, విద్యార్థులపై కేసులు ఉపసంహరించుకోవాలని లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలను ఉధతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వలదాసు దుర్గయ్య ఖిల వరంగల్, రంగసాయిపేట ఏరియా కమిటీ సభ్యులు ధర్మారపు సాంబమూర్తి, మంజుల, ఉదయశ్రీ, మల్లయ్య, స్వాతి, శమీన, రఫీ, తదితరులు పాల్గొన్నారు.



దొడ్డి కొమురయ్య అడుగుజాడల్లో నడవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

దొడ్డి కొమురయ్య అడుగుజాడల్లో నడవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో దొడ్డు కొమరయ్య జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని వారి చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య జనగామ జిల్లాలో కడవెండి గ్రామంలో 1927 , ఏప్రిల్ 3న జన్మించి 19 ఏళ్ల లోనే అమరుడై తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడుగా,తొలి అమరవీరుడిగా పేరొందిన మహనియుడని కొనియాడారు. జనగామ జిల్లాలో పోరాటయోధులు జన్మించారని వారు ఏ కుటుంబంలో పుట్టారన్న దాని కంటే ఏలాంటి మార్పు తీసుకువచ్చారన్నదే ముఖ్యమని, వారిని మనం గుర్తు చేసుకోన్నారు.కుల సంఘాలకు నిరుద్యోగ యువతి యువకులకు రాష్ట్ర ప్రభుత్వం, రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, దరఖాస్తు చేసుకొనుటకు గడువు ఏప్రిల్ 14 వరకు పొడిగించినందున అర్హత కలిగిన నిరుద్యో గులు మాన్యువల్ గా కానీ ఆన్లైన్ లో మండల ఎంపిడిఓ కార్యాలయం లో, వరంగల్ అర్బన్ పరిధిలో జీడబ్ల్యూఎంసిలో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి మాట్లాడుతూ దొడ్డి కొండయ్య జయంతిని పురస్కరించుకుని వారు ప్రజలకు జరిగే అన్యా యాన్ని ఎదిరించి ప్రజల కోసం పోరాడి పోరాట యోధుడిగా పేరొందిన ఘనత సాధించారని అన్నారు.

వినాయక పార్కింగ్ యాడ్ ప్రారంభం

నవతెలంగాణ కాశిబుగ్గ

వరంగల్ బస్టాండ్ సమీపంలోని శరణ్య హెూటల్ పక్కన ఏర్పాటు చేసిన వినాయక పార్కింగ్ యాడ్ ను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోపాల నవీన్ రాజ్ ట్రాఫిక్ ఎస్ఐ రణధీర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ బస్టాండ్, రైల్వే స్టేషన్ ల నుండి ప్రతిరోజు ఎంతోమంది ఇతర ప్రాంతాలకు ప్రయాణం చేస్తారని, వాహనా దారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ యజ మాన్యం సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకుడు షేక్ బాబా ఖాదర్ అలీ ఆటో కన్సల్టెన్సీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుకూరి భాస్కర్ ప్రధాన కార్యదర్శి బండా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపాక సీతారామాంజనేయ స్వామి కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని పత్తిపాక గ్రామ శ్రీ సీతారామచంద్రస్వామి దేవా లయ కమిటీని గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవాధ్యక్షులుగా పసూనూటి లక్ష్మీనారాయణ, చైర్మన్గా పసూనూటి సంతోష్ కుమార్, వైఎస్ చేర్మన్గా లావుడ్యా చిన్న తిరుమల్, ప్రధాన కార్యదర్శి గా బోడ లక్ష్మణ్, కోశాధికారిగా ఉసిల్లపాటి సురేష్, సహాయ కార్యదర్శిగా బాదావాతు సునీల్, కార్యదర్శిగా గట్ల వేంకటేశ్వర్లు, కమిటీ సభ్యులుగా పరుశు రాములు, మనోహర్ , యాకయ్య , రఘుపతి, వీరాస్వామి, మోహన్, మల్లయ్య రాములు, రాజాలు, రమేష్ లను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకన్నారు.

డంపింగ్ యార్డును పరిశీలించిన డీపీఓ



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని డంపింగ్ యార్డును గురువారం హనుమకొండ డీపీఓ రమాకాంత్ పరిశీలించారు. డంపింగ్‌యార్డు నిరుపయోగంగా ఎందుకు ఉంటుందని పంచాయతీ కార్యదర్శి రత్నాకర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ డంపింగ్ యార్డును వినియోగించి తడిచెత్తను పొడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువును తయారు చేసి అమ్మాలని సూచించారు. చెత్తను రోడ్డు ప్రక్కలకు కుప్పలుగా పోసి తగలపెట్టవద్దని గ్రామ పంచాయతీ ట్రాక్టర్లో సేకరించిన చెత్తను నేరుగా డంపింగ్‌యార్డుకు తరలించాలన్నారు. రోడ్ల ప్రక్కన చెత్తను పోసి తగలపెడితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకొని రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీఓ రంజిత్ కుమార్ ఉన్నారు.

బార్‌షాపు లైసెన్స్ కోసం దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గతంలో రెన్యువల్ కాకుండా మిగిలిన 4 బార్లకు సంబంధించి మళ్ళీ లైసెన్సులు జారీ చేయుట కొరకు అర్హులైన ఆసక్తి కలిగిన దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడానికి నోటిఫికేషన్ జారీ చేసినట్లు వరంగల్ అర్బన్ జిల్లా ఎక్సైజ్ అధికారి కె. చంద్రశేఖర్ తెలిపారు. ఈనెల 26న సాయంత్రం 5 గంటల వరకు **https://tgbcl.telangana.gov.in** వెబ్‌సైట్ ద్వారా లేదా సమీపంలోని ఎక్సైజ్‌స్టేషన్‌లో అందించాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈనెల 29న ఉదయం 11 గంటలకు లైసెన్స్ ఎంపిక కొరకు డ్రా తీయబడుతుందని మరిన్ని వివరాలకు 0870-2577502, 8712659019, అర్బన్-8712659022, 8712659020లో సంప్రదించాలని తెలిపారు.

డ్రంక్‌అండ్‌డ్రైవ్ కేసులో ఐదుగురికి జైలు శిక్ష

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మద్యంసేవించి వాహనాలు నడిపిన ఐదుగురు వ్యక్తులకు రెండవ తరగతి మేజిస్ట్రేట్ ఫాతిమా రెండురోజుల జైలుశిక్ష విధించారు. కాజీపేట ట్రాఫిక్ సిఐ పి.నాగబాబు తెలిపిన వివరాల ప్రకారం కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తుండగా అందులో ఐదుగురు వ్యక్తులు మోతాదుకు మించి మద్యం సేవించి పట్టుబడగా వారిని కోర్టులో హాజరు పరుచగా చిన్న రేణుబాబు, రాచుటి బాలచంద్రుడు, భూక్యా కొమురెల్లి, సల్ల రాజేష్‌లకు 2 రోజుల జైలు శిక్ష, వేముగంటి రవీందర్‌కు ఒక రోజు జైలు శిక్ష విధించగా వారిని పరకాల సబ్ జైలుకు పంపించినారనీ తెలిపారు. కోర్టు ఈ ఐదుగురితో పాటు మరో 16 మందికి జరిమానా విధించారన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గంగిరేణిగూడెం గ్రామానికి చెందిన చెంగిలి రాజమౌళి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. రాజమౌళి ఆర్థిక పరిస్థితిని చూసి గ్రామానికి చెందిన యువకులు రూ.23,500లు జమచేసి రాజమౌళి కుటుంబ సభ్యులకు అందజేశారు.

నిరుద్యోగ కళాకారులకు అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాలు కల్పించాలని మండల నిరుద్యో కళాకారుల సంఘం అధ్యక్షుడు రాజోజు మధు, ఉపాధ్యక్షుడు వేముల శ్రీనివాస్ అన్నారు. నిరుద్యోగ కళాకారుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగ కళాకారుల ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, సంస్కృతికసారధిలో ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో సురేష్, రాజనర్సు, రమేష్, కృష్ణం రాజు, జేమ్స్‌సుధాకర్, సంతోష, ప్రమీల,మధు,జ్యోతి, మహేందర్ పాల్గొన్నారు.

కాంప్లెక్స్ హెచ్‌ఎంగా జ్ఞానేశ్వర్

నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రం వేలేరులోని జెడ్పిహెచ్ఎస్ వేలేరు కాంప్లెక్స్ స్కూల్ హెచ్‌ఎంగా జ్ఞానేశ్వర్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛము అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వీరయ్య, దయాకర్, పోతుల ఉమాదేవి, సౌందర్య, ఎండి సత్తార్, అనిల్, సదానందం,రవి, రమేశ్, మహేందర్ రెడ్డి తదితరులతోపాటు సిఆర్‌పి మొగిలిచర్ల శ్రీనివాస్, ఐఈఆర్‌పి స్నేహలత, నాన్‌టీచింగ్ సిబ్బంది రుద్రమదేవి, అంకుశావళి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో డీకే జయంతి



నవతెలంగాణ-నక్కలగుట్ట

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య గురువారం జయంతిని బాలసముద్రం బిఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజనీకాంత్ నిర్వహించగా ముఖ్య అతిథులుగా మాజీ చైర్మన్లు సుధీర బాబు, మర్రి యాదవ రెడ్డిపాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు దొడ్డి కొమురయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ నయీమొద్దీన్, సల్వాజీ రవీందర్‌రావు, తుమ్మ ఆనంద్, మూడిక రాజుయాదవ్, కోటేశ్వర్ రావు, పైండ్ల రాజ్ కుమార్, దేవమ్మ, రఘు, ఖలీల్, కంది యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసంకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-సుబేదారి

మైనార్టీ నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి దాసరి మురళీధర్‌రెడ్డి అన్నారు. మైనారిటీ ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన,పార్శీకు చెందిన నిరుద్యోగ యువతకు స్వ యం ఉపాధి అవకాశాలతో ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించిందని జిల్లాలోని అర్హత ఆసక్తి గలవారు ఓబీఎంఎంఎస్ ఆన్‌లైన్ పోర్టల్ **https://tgobmmsnew.cgg.gov.in** ద్వారా ఈనెల 14లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపీడీఓఓ కార్యాలయంలో ఆఫ్ లైన్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు

ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరెకుల సంఘం జిల్లా కార్యదర్శి నాగుర్ల సంతోష్‌రావు, రైతు సంఘం జిల్లా నాయకులు వరికెల కిషన్ రావు చత్రపతి శివాజీ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగూర్ల రాజీరు, ధర్మారావు, బాపూరావు, దేవేందర్, శివ రావు, తిరుపతి యాదవ్, ఎల్లస్వామి, రాజు కిషన్ రావు నాగేశ్వరరావు యుగంధర్ రంజిత్ యాదవ్ కోటి, నర్సింగారావు, శివరావు తదితరులు పాల్గొన్నారు.

టాస్ తిమ్మాపూర్ కమిటీ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని తిమ్మాపూర్‌లో తెలంగాణ అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా గూడెం శ్యామ్, అధ్యక్షుడిగా దామెర తరుణ్, ఉపాధ్యక్షుడిగా గూడెం దినేష్, ప్రధాన కార్యదర్శిగూడెం నాగరాజు, సంయుక్త కార్యదర్శి వెల్తురు ప్రశాంత్, కోశాధికారి గూడెం దినేష్, కమిటీ సభ్యులుగా తాళ్లపెల్లి రంజిత్ గౌడ్, మడిపల్లి రమేష్, శ్రీరాముల కృష్ణమూర్తి, సందెల శ్రీకాంత్, గూడెం లింగయ్య, వెల్తూరి గణేష్, గాజుల రమేష్, కానుకుంట్ల శంకరాచారి, దుర్శనపు రాజమౌళి, పసుల జగదీష్, మూల బాలకష్ణ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రజా పాలన కాదు నిర్బంధాల, నిరంకుశ పాలన : దాస్యం



నవతెలంగాణ-నయీంనగర్

ప్రజా పాలన అందిస్తామన్న కాంగ్రెస్ నేడు నిర్బంధాల, నిరంకుశ పాలనను కొనసాగిస్తోందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ విమర్శించారు. పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన కేయూ విద్యార్థి సంఘాల నాయకులను సుబేదారి పోలీస్ స్టేషన్ వెళ్లి పరామర్శించారు. అనంతరం దాస్యం విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. నాడు తెలంగాణ కోసం, అనంతరం తెలంగాణ అభివృద్ధిలో, నేడు హక్కుల కోసం పోరాటంలో విద్యార్థుల పాత్ర ప్రముఖమైందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు అనేక హామీలు ఇచ్చిందని, నేడు హక్కుల కోసం ప్రశ్నిస్తుంటే అరెస్టులు చేస్తూ అవమానపరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన భూముల వేలం ను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న హెచ్‌సీయూ, ఇతర యూనివర్సిటీల విద్యార్థుల అరెస్ట్ అప్రజాస్వామికమని వారి అరెస్ట్‌లను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ, మేము పోరాడుతామని,కాంగ్రెస్ విద్యార్థులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేవరకు ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం : రేవూరి



నవతెలంగాణ-దామెర

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. దామెర మండలంలోని ల్యాదల్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న స్కిల్ డెవలప్‌మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ఫర్ ఉమెన్ సెంటర్ పనులను గురువారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళా సోదరీమణులను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి స్కిల్‌డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్నామని తద్వారా ఇంటర్నేషనల్ స్థాయిలో ప్రొడక్ట్స్‌ని తయారు చేయగలుగుతామని అన్నారు. ల్యాదల్లలో సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల ఆత్మకూరు, దామెర, నడికూడ, పరకాల మహిళలకు అందుబాటులో ఉంటుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ప్రతిఇంట్లో ఒకరికి ఉపాధి అవకాశాలు పొందుతారని, త్వరలో దామెర మండల కేంద్రంలో డైరీసెంటర్‌ను కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, అలాగే నిరుద్యోగ యువతకి ఈనెల 4వ తేదీన మెగా జాబ్ మేళాఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేనశీను,ఆర్డీవో నారాయణ, తహసిల్దార్ జ్యోతివరలక్ష్మి దేవి, ఎంపీడీవో గుమ్మడి కల్పన, ఇంజనీరింగ్ అధికారులు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మన్యం ప్రకాష్‌రెడ్డి, గుడిపాటి శ్రీధర్‌రెడ్డి, పోలేపాక శ్రీనివాస్, బిల్లా రమణారెడ్డి, సదిరం పోచయ్య, దుర్శెట్టి బిక్షపతిలు పాల్గొన్నారు.

ప్రతికూల వాతావరణంలో నాణ్యమైన విద్యుత్ అందించాలి

- టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి

నవతెలంగాణ-నక్కలగుట్ట

ప్రతీకూల వాతావరణంలో సైతం వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందించాలని టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఆదేశించారు. నక్కలగుట్టలోని ఎన్‌పీడీసీఎల్ కార్యాలయంలో డైరెక్టర్లు, సీఈలు, జీఎంలతో సీఎండీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు, ఈదురుగాలులు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో 16 సర్కిళ్ల పరిధిలో విద్యుత్ అధికారులు అందరు అప్రమత్తంగా ఉండాలని, ప్రతికూల వాతావరణం లో ఎక్కడైనా ట్రిప్పింగ్స్ , బ్రేక్ డౌన్స్ సంభవించిన యెడల త్వరితగతిన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలన్నారు. సమ్మర్‌యాక్షన్ ప్లాన్‌లో భాగంగా వినియోగదారులందరకు నాణ్యత గల నిరంతర విద్యుత్తు సరఫరా ఇచ్చేందుకు అవసరమైన అన్ని పనులను పూర్తి చేయాలని, ప్రత్యామ్నాయ విద్యుత్ అందించే ఇంటర్ లింకింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు, అభివృద్ధిపనుల్లో భాగమైనటువంటి పోల్ నంబరింగ్ ప్రక్రియ, పోల్ మ్యాపింగ్ పనులు పై సమీక్ష జరిపి పెండింగ్ ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. టీజీఎన్ పిఈసీఎల్ టోల్ ఫ్రీ నంబర్ 1912 కు వచ్చే కాల్స్ మీద పూర్తి అవగాహన, పర్యవేక్షణ ఉండాలని ఆదేశిస్తూ ఫీడ్ బ్యాక్ సెల్ తీసుకుంటున్న అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.



టీజీ ఎన్పీడీసీఎల్ లో మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టబడిన కన్స్యూమర్ ఫీడ్ బ్యాక్‌సెల్ సత్ఫలితాలు ఇస్తూ వినియోగదారులు రేటింగ్ 4 నుంచి 5 ఇస్తున్నారని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, టి. సదర్ లాల్, వి.తిరుపతిరెడ్డి, టి.మధుసూదన్, సిఈలు కె.తిరుమల్ రావు, అశోక్, బికంసింగ్, వెంకటరమణ, జియంలు అన్నపూర్ణ, నాగప్రసాద్, సురేందర్ , శ్రీనివాస్, వేణుబాబు, కష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బాలింతలకు ఏడాదిపాటు సేవలు అందించాలి : డీఎంహెచ్‌ఓ

నవతెలంగాణ-కమలాపూర్

ప్రసవ అనంతరం సంవత్సరం వరకు తల్లులకు ఫాలోఅప్ సేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ.అప్పయ్య తెలిపారు. గురువారం మండలంలో కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న వంగపల్లి, మర్రిపల్లి గూడెం ఉపకేంద్రాన్ని సందర్శించి బాలింతసేవలు, వయో వృద్ధుల సేవలు, ఉప కేంద్రంలో అందుతున్నటు సేవలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రసవానంతరం సంవత్సరం వరకు కూడా తల్లులకు ఫాలోఅప్ సేవలు అందించాలన్నారు. ఏఎన్ఎం, ఆశవర్కర్లు బాలింతలను సంవత్సరంపాటు పర్యవేక్షిస్తూ తగిన సేవలు అందించాలని సూచించారు. వంగపల్లి లో ని ర్మాణం పూర్తి చేసుకొని ఉన్నటువంటి ఉపకేంద్ర భవ నాన్ని పరిశీలించారు.



ఉప్పల్ పీహెచ్‌సీ పరిధిలోని గుండెడు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాన్ని సందర్శించి ఆ కేంద్రంలో అందిస్తున్న వయోవద్ధుల సేవలు, దీర్ఘకాలిక వ్యాధితో బాధతో బాధపడుతున్నటువంటి వారి సేవలు, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో అందుతున్నటువంటి సేవలు గురించి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ నాగరాజు, డాక్టర్ సంయుక్త, హెల్త్ సూపర్వైజర్లు వెంకటరమణారెడ్డి, థామస్, అమృత హెల్త్ అసిస్టెంట్లు రాము,బాబు, సిస్టర్లు సరోజ, ప్రేమలత, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులను పూర్తిచేసి సాగునీరు అందిస్తాం : కడియం

నవతెలంగాణ-ధర్మసాగర్

దేవాదుల ప్రాజెక్టు అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. దేవాదుల ఎత్తిపోతల పథకం నియోజకవర్గ రైతులు, ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించే దిశగా ఈ ప్రాజెక్టును 2003లోనే నేను టిడిపి ప్రభుత్వంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడే ప్రారంభించడం జరిగిందని అన్నారు. దాదాపు 30 ఏళ్లుగా నా రాజకీయ జీవిత చరిత్రలో నియోజకవర్గ ప్రజలకు నేను చేసిన అతి పెద్ద పని దేవాదుల ఎత్తిపోతల పథకమేనని సగర్వంగా చెప్పుకుంటున్నానని తెలిపారు.దేశంలోనే ఎక్కడలేని విధంగా ఈ ప్రాజెక్టును తీసుకురావడం జరిగిందని మొదలుపెట్టిన నేనే వచ్చే సంవత్సరం డిసెంబర్‌లోగా దేవాదుల ప్రాజెక్టుల పనులు పూర్తి స్థాయిలో పూర్తి చేయుటకు నా సాయి శక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి అనుకొని ఉన్న 400 భూమి బీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన పదవిలో ఉన్నప్పుడు ఇది ప్రభుత్వ భూమి అని నిర్ధారించడం జరిగిందని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించి సుప్రీం కోర్టు స్పష్టంగా అప్పుడే తీర్పును వెల్లడి చేసిందని అన్నారు.



ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి తన సొంత ఛానల్ లో, కొన్ని యూట్యూబ్ల సహకారంతో ప్రజలను మభ్యపెట్టేందుకు తన మాయ మాటలతో మాట మార్చడం ఎంతవరకు కరెక్ట్ అని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్ష కోట్ల రూపాయలను వేచించి నిర్మిస్తే అది నిలుపుపయోగంగానే ఉండటమే కాకుండా, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అప్పుల భారంలో ముంచి కుదిపి వేయడానికి మూల కారణమే ఈ ప్రాజెక్టు అని తెలిపారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి ఆనుకుని ఉన్న 400 ఎకరాల భూమి ప్రజా పథకాలకు వాటిని వేలం వేస్తే కొంత ఆదాయం వసుందని, దీంతో నిరుద్యోగ యువతీ యువకులకు కొంత ఉపయోగపడే రీతిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుకు సాగుతున్న తరుణంలో ప్రతిపక్షాల ఈ రకంగా ప్రజలను రెచ్చగొట్టడం మానుకోవాలని హితవు పలికారు. సీఎం రూ.60 కోట్లతో రాజీవ్ యువ వికాసం పేరిట తీసుకొస్తున్న నిరుద్యోగ యువత యువకులకు కులాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు రూ.50వేల నుండి రూ.5 లక్షల వరకు సబ్సిడీ మేరకు అందించే గొప్ప పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఈ పథకాన్ని యువతి,యువకులందరూ వినియోగించుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి యాకూబ్ పాషా, మాజీ ప్రజాప్రతినిధులు ఎర్రబెల్లి శరత్, రాజు, కోనూరు రాజు, రొండి రాజు యాదవ్, ముఖ్య కార్యకర్తలు, గ్రామస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గంజాయితో పోలీసులకు చిక్కిన యువకుడు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గంజాయిని తరలించేందుకు యత్నిస్తున్న యువకుడిని పట్టుకుని అరెస్ట్‌చేసినట్లు ఎస్ఐ కే.కిశోర్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుధవారం సాయంత్రం హనుమకొండ బస్టాండ్ సర్కిల్ వద్ద ఓ గుర్తుతెలియని యువకుడు అనుమానాస్పద స్థితిలో బ్యాగుతో కనిపించడంతో పోలీసులు ఆయన వద్దకు చేరుకుని ప్రశ్నించగా పారిపోయేందుకు యత్నించగా పట్టుకుని తనిఖీ చేయడంతో ఓ యువకుడి వద్ద ఉన్న బ్యాగులో 12 గంజాయి ప్లాకెట్లు లభ్యమయ్యాయన్నారు. వెంటనే అతడిని పోలీసు స్టేషన్‌కు తరలించి విచారించగా వివరాలు వెల్లడించినట్లు చెప్పారు. గుజరాత్ రాష్ట్రంలోని వడోదరకు చెందిన గౌతమ్‌భరత్‌సింధే అనే యువకుడు సమోసాలు విక్రయిస్తూ జీవనాన్ని సాగించేవాడని కొంత మంది ప్రలోభాలకు లొంగి 16 కిలోల ఎండు గంజాయిని 12 ప్యాకెట్లలో ఒరిస్సా బలుగాం నుండి కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో తరలిస్తుండగా పోలీసుల తనిఖీలతో వరంగల్‌లో దిగి బస్సులో హైదరాబాద్‌కు వెళ్లే క్రమంలో పోలీసులకు పట్టుబడినట్లు వివరించారు. కాగా యువకుడిని రిమాండ్‌కు తరలించినట్లు అడ్మిన్ ఎస్ఐ అశోక్‌కుమార్ వివరించారు.

మండల స్థాయి క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-వేలేరు

రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ మండలస్థాయి క్విజ్ పోటీలను ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంఈవో మొగిలిచర్ల చంద్రమౌళి అధ్యక్షతన వేలేరు జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించారు. ఈ పోటీలలో సీనియర్స్ విభాగంలో మొదటి, ద్వితీయ స్థానాలలో టీజీఆర్ఎస్ విద్యార్థులు డి.అక్షయ్ 9వ తరగతి, ఎం రుతిక్ ఎనిమిదవ తరగతి విద్యార్థి నిలిచారు. జూనియర్స్ విభాగంలో సెంట్ ఫ్రాన్సిస్ వేలేరు ఏడవ తరగతి విద్యార్థి బి.కావ్యశ్రీ మొదటి స్థానంలో నిలువగా టిజిఆర్ఎస్ వేలేరు ఏడవ తరగతి విద్యార్థి కే శ్రీకర్ ఆదిత్య ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఎంఈవో మొగిలిచర్ల చంద్రమౌళి మాట్లాడుతూ పోటీలలో పాల్గొనడమే ముఖ్యమని తద్వారా జ్ఞానసముపార్జన జరిగి విజేతలవడానికి మార్గం సుగుమం అవుతుందని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం జ్ఞానేశ్వర్, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు దయాకర్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీధర్, గైడ్‌టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వమంటే ప్రజల ప్రభుత్వం

- బీజేపీ నాయకులు తెలుసుకొని మాట్లాడాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-ధర్మసాగర్

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వమని, ప్రజల కోసమే పనిచేస్తుందని మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని నారాయణగిరి, ముప్పారం, ధర్మసాగర్ గ్రామాల్లో ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక తహసీల్దార్ ఎం సదానందం, ఎంపీడీఓ ఏ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.10వేల కోట్లతో అర్హులైన నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో 90లక్షల నుండి కోటిమంది లబ్ధిదారులకు సుమారు రూ.13,500కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 60 శాతం చూస్తుందని, కేంద్ర ప్రభుత్వం కేవలం 40శాతమే అందిస్తుందన్నారు. ఈ విషయాన్ని బీజేపీ నాయకులు విమర్శ చేసేముందు విషయాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం మిత్తికడుతూ, సంక్షేమపథకాలు అమలు చేయడం జరిగిందని వివరించారు. విషయం తెలుసుకోకుండా ప్రభుత్వంపై విమర్శలు చేయడం వారికి సరైన పద్ధతికాదని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో,డీఏస్థానిక ఎనుమాముల మార్కెట్ జిల్లా డైరెక్టర్ బోడ్డు ప్రదీప్‌కుమార్, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ పిట్టల సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దార్ సందీప్, ఆర్ఐలు అనుపమ, కవిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు ఎర్రబెల్లి శరత్, రొండి రాజు, వనమాల, బొడ్డు వాసుదేవ్, బొడ్డు లెనిన్, డీలర్లు బొడ్డు ఇమాన్, అరుణ, ఇసంపల్లి విజయజాన్, చిలుక దయాకర్ పుష్పాంజలి, నాయకులు దుర్గయ్య, కోనూరు రాజు,కొలిపాక రమేష్, చట్ల రమేష్, అంకం రాజమణి తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : మండలకేంద్రం వేలేరుతో పాటు గుండ్లసాగర్, షోడశపల్లి గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా ఆహార భద్రత కార్డ్ ఉన్న ప్రతిఒక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఆర్డీవో రమేష్ రాథోడ్, డిఎస్ఓ, తాసిల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మి ప్రసన్న, ఎంపీఓ, మాజీ మండల, గ్రామాల ప్రజా ప్రతినిధులు విజయపురి మల్లికార్జున్, గోదల రాజిరెడ్డి, రామ్ చందర్, బిల్లా యాదగిరి, సద్దాం హుస్సేన్, జుర్రు సంపత్, లక్ష్మణ్ నాయక్ తదితర మాజీ ప్రజాప్రతినిధులు, సన్నబియ్యం లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య

- అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ సాయుధ పోరాటం తొలి పోరాటయోధుడు దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకుని జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి అన్నారు. దొడ్డి కొమురయ్య 98వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా కడవెండి గ్రామంలో ఒక సాధారణ కురుమ గొర్రెల కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య ఒక మహోన్నత ఉద్యమ శిఖరంగా ఎదగడం గర్వకారణమన్నారు.అప్పట్లో నిజాం పాలనలో జాగిదారులు, దేశ్‌ముఖ్‌లు, భూస్వాములు, పాండేలు, మొదల్కైన దొరల ఆగడాలకు విసిగి వేసారిన ప్రజలను చైతన్యపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వైవి గణేష్, బీసీవెల్ఫేర్ అధికారిరాంరెడ్డి, జిల్లా కోశాధికారి శ్రీనివాస్ కుమార్, జిల్లా టూరిజం అధికారి శివాజీ, టీజీఓ సంఘం కార్యదర్శి ఆసనాల శ్రీనివాస్, గౌడసంఘం అధ్యక్షులు రామస్వామి, బీసీ సంక్షేమ సం ఘం జిల్లా అధ్యక్షులు శ్యామ్, ఎన్జీవో నాయకులు మండల పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

డీపీఓకు జీపీ వర్కర్ల సమ్మె నోటీస్



నవతెలంగాణ-నడికూడ

గ్రామ పంచాయతీ సిబ్బం దికి మెడకు ఉరితాడు లాగా బిగించబడ్డ జీవో నెం. 51ను తక్షణమే సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలను కల్పించాలని అందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతూ తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) హనుమకొండ జిల్లా అధ్యక్షులు పల్లె రామన్న అధ్యక్షతన జిల్లా పంచాయతీ అధికారి రమకాంత్‌కి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెలో భాగంగా సమ్మె నోటిస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 ఏళ్లుగా అతి తక్కువ వేతనాలతో పని చేస్తూ గ్రామాలను శుభ్రంగా ఉంచుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.

అనేకసార్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కి అధికారులకు విన్నవించినప్పటికీ సమ స్యలను పట్టించుకోకపోవడం వల్ల ప్రతినెల వేతనాలు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 19 తర్వాత ఏ రోజు నుండైనా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెను చేపడుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

సమయపాలనతో ఉత్తమ సేవలందించాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా పీహెచ్‌సీ సిబ్బంది నాణ్యమైన వైద్య సేవలందించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. గురువారం డాక్టర్ శ్యాంప్రసాద్ ఆసుపత్రికి రాగా సిబ్బంది పూలబొకేతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమములో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బానోత్ నెహ్రూ చంద్ నాయక్, పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మహేందర్ రుచిత, డాక్టర్ శృతి, డాక్టర్ భారతి, డాక్టర్ అలేఖ్య డాక్టర్ కవిత, సూపర్వైజర్లు సులోచన, ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న తిరుపతికి సన్మానం



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియాలో స్విమ్మింగ్ కోచ్‌గా పనిచేసి బెల్లంపల్లి ఏరియాకి బదిలీపై వెళ్తున్న భీముని తిరుపతిని గురువారం ఏరియా పర్సనల్ డీజీఎం మారుతి, డిపార్ట్మెంట్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి విధులలో ఎలాంటి రిమార్కులు లేకుండా పనిచేశారని, ఇలాగే పని చేయాలని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సన్మాన గ్రహీత తిరుపతి మాట్లాడుతూ తనతో కలిసి పని చేసిన ఉద్యోగులందరికీ, సన్మానించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎం గుండు రాజు, సీనియర్ పీఓ శ్రావణ్ కుమార్, క్లర్కులు రవి, చంద్రయ్య, శివ, ప్రణయ్, ప్రతిభ, స్పోర్ట్స్ సూపర్వైజర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల నూతన ఆర్చ్ ప్రారంభం



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి పాఠశాల నూతన ఆర్చ్‌ను గురువారం భూపాలపల్లి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. పాఠశాల సూచిక బోర్డులు, ఆర్చ్ లేకపోవడం, సమస్యలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి జీఎం దృష్టికి తీసుకొచ్చారు. జీఎం సానుకూలంగా స్పందించి ఆర్చ్‌ని ఏర్పాటు చేశారు. మిగతా సమస్యలు కూడా త్వరగా పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కవీంద్ర, ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

తిండిలో తేడా వద్దనే సన్నబియ్యం పంపిణీ

మంత్రి ధనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు

తిండిలో ధనికుడు, పేద అనే తేడా ఉండొద్దనే ఉద్ధేశంతో రాష్ట్ర పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రారంభించారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ-శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచం దర్‌తో కలి సి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వల్ల పేదలు అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ప్రజలకు సరిపడా సన్న వడ్లను రైతులు పండించారని, ప్రభుత్వమే





మంగపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్నా మంత్రి సీతక్క

కొనుగోలు చేసి రైతులకు రూ.500 బోనస్ చెల్లించి తిరిగి పేదలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆహార భద్రత చట్టం తెచ్చి ఉచితంగా బియ్యం పంపిణీ చేపట్టిందన్నారు. అదే తరహాలో పనికి ఆహార పథకం ప్రవేశపెట్టిందని అన్నారు. భూమిలేని నిరుపేద కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు అందిం చాలని నిర్ణయం చేసి మొదటి దఫాగా రూ.6 వేలు ఇప్పటికే అందించడం జరి గిందని అనానరు. మహిళా సంఘాల మహిళలు పలు వ్యాపారాలు చేసుకోవడా నికి ఇప్పటికే జిల్లాలో రూ.251 కోట్లు అందించామని, రూ.9 కోట్ల వడ్డీ రుణాలు వారి ఖాతాలో జమ చేశామని అన్నారు. రేషన్ కార్డు లేని నిరుపేదలకు రానున్న రోజులలో నూతన రేషన్ కార్డులు అందిస్తామని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర్ మాట్లాడారు. ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడమే కాకుండా గురుకుల, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సైతం సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. సన్న బియ్యాన్ని అమ్ముకోకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.

కళ్యాణలక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

మంగపేట, కన్నాయిగూడెం చింతగూడెం గ్రామంలోని కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు, ఏటూర్‌నాగారంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మంత్రి సీతక్క చెక్కులు అందించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, గ్రం థాలయ సంస్థ చైర్మన్ రవిచందం, డిసిఎస్ఓ డీఎం రాం పతి, తహసీల్దార్లు రవీందర్‌రెడ్డి, ఎం వేణుగోపాల్, ఎంపీడీవోలు రామక ష?, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నాడు వరివేస్తే ఉరి... నేడు వరి వేస్తేనే సిరి

మంగపేట : గత బీఆర్ఎస్ పాలనలో వరి వేస్తే ఉరి అన్న చందంగా ఉన్న పరిస్థితులను నేటి కాంగ్రెస్ పాలనలో వరి వేస్తేనే సిరి అనే పరిస్థితులకు తీసుకువచ్చామని మంత్రి సీతక్క అన్నారు. గురువారం మండలానికి వచ్చిన సీతక్క మండలంలోని కమలాపురం గ్రామంలోని దళిత వాడలో పౌర సరఫరా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ములుగు జిల్లాలో ఏ ఒక్క రైతుకు సన్న రకం వడ్లకు బోనస్ బకాయి లేకుండా చెల్లించామన్నారు. అంచలంచలుగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కడెం ప్రాజెక్టు నుండి మంగపేట మండలంలోని మల్లూరు ప్రాజెక్టు వంటి చిన్న పెద్ద ప్రాజెక్టులు కట్టించిన ఘనత నాటి కాంగ్రెస్ నాయకులదే అని గుర్తు చేశారు. ఇందిరా జల ప్రభ కింద బోర్లు వేయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందేనన్నారు. నేడు గిరి వికాస్ కింద పోడు భూములలో కూడా బోర్లు వేయిస్తుందన్నారు. ప్రస్తుతం యా సంగిలో కూడా అత్యధి కంగా వరి పంట వేశారాని, ఆ పంట దిగుబడులు సన్న బియ్యం రూపంలో మన ఇళ్లకు వస్తుందని అన్నారు. కలెక్టర్ టిఎస్ దివాకర, తాసిల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో బద్దు నాయక్, ఎంపీఓ మమత, డీటీ మల్లేశ్వరరావు, ఆర్ఐ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర మానుకోవాలి

దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటున్న రాజ్యాంగాన్ని మార్చాలనే బీజేపీ కుట్రను మానుకోవాలని మంత్రి సీతక్క అన్నారు. గురువారం మండలం కేంద్రంలోని తెలంగాణ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం నిర్వహించారు. సీతక్క హాజరై కొమరం భీమ్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. అ నంతరం షాదీము బారక్, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు క్షమించరానివని అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల నాయకులు మైల జయరాంరెడ్డి, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, అయ్యోరి యానయ్య, హిదాయతుల్లా ముత్తినేని ఆదినారాయణ, మాసిరెడ్డి వెంకట్ రెడ్డి, నరేందర్ నాగేంద్ర బాబు పాల్గొన్నారు.



మంగపేటలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క

ఆదర్శప్రాయుడు దొడ్డి కొమురయ్య

- **జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ**

నవతెలంగాణ-భూపాలపల్లి



తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆదర్శ ప్రాయుడని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ ఉద్యమంలో విశిష్టమైన పాత్ర పోషించారని అన్నారు. రైతుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని ఆయన సేవలను కొనియాడారు. దోపిడి వ్యవస్థ, వెట్టి చాకిరి విధానాలకు వ్యతిరేకంగా యువతను కూడగట్టుకుని దొరలు, భూస్వాములపై పోరాటం చేశారని తెలిపారు. దొడ్డి కొమురయ్య ఆదర్శ ప్రాయుడని ఆయన ఆశయాలను నేటి యువతరం సూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, బీసి సంక్షేమ అధికారి శైలజ, యాదవ, ఇతర కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని రమణక్కపేట, తిమ్మంపేట, కంపోనిగూడెం, కమలాపురం గ్రామాలలో సెర్ప్, డీఆర్‌డీఏ ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం అడిషనల్ డీఆర్‌డీఓ బాలస్వామి ప్రా రంభించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రస్తుతం సన్నరకం వడ్లు రూ.2320 దొడ్డు రకం వడ్లు రూ.2300 మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీ ఏపీఎం అప్పారావు, సీసీ జనార్ధన్, మల్లీశ్వరి, తార కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

'మనోజ్‌రెడ్డి'ని ఆదర్శంగా తీసుకోవాలి

వాకర్స్ క్లబ్ అధ్యక్షులు దిడ్డి మోహన్‌రావు


నవతెలంగాణ-గోవిందరావుపేట



గ్రూపు వన్ ఫలితాల్లో ర్యాంకు సాధించిన మనోజ్‌రెడ్డిని ఆదర్శంగా తీసు కొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని వాకర్స్ క్లబ్ అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు అన్నారు. గురువారం మండలంలోని పస్రా గ్రామంలో ఏనుగ రవీందర్ రెడ్డి,వాసవిల కుమారుడు మనోజ్ రెడ్డిని వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ర్యాంకు సాధించడం మనందరికీ గర్వకారణమని ఆయన అన్నా రు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షుడు సూడి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్య క్షులు డాక్టర్ కుమార్‌స్వామి, కోశాధికారి భూక్య బాబురావుతోపాటు 50 మంది సభ్యులు పాల్గొన్నారు.

ముస్తాబైన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయం

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆల యంలో ఏప్రిల్ 6న నిర్వహించనున్న శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలలో భా గంగా సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అం గరంగ వైభవంగా ముస్తాబు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్‌గౌడ్ మాట్లాడుతూ ఆదివారం నిర్వహించనున్న సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో మొదటగా వేద పండితుల ఆధ్వర్యంలో తొలక్కం పారాయణం జరుగుతుందన్నారు. అనంతరం రథయాత్ర ఉంటుందన్నారు. ఏప్రిల్ 11న నాగబెల్లితో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూలా శ్రీనివాస్‌గౌడ్, బటిక స్వామి బూర రాజగోపాల్, మాదాసు అర్జున్, మాదాసు మొగిలి, దయ్యాల భద్రయ్య పాండవుల భద్రయ్య, మోటపోతుల రాజన్నగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలు ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)

చిన్నకాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా ఆదివారంపేట చెరువు పరిధిలో ప్రధాన కాల్వల నిర్మాణానికి భూ సేకరణ కోసం గురువారం, శుక్రవారం మండలంలోని ఆరు గ్రామపంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. గురువారం ఆదివారంపేట, గుమ్మాళ్లపల్లి, ఒడి పిలవంచ గ్రామ పంచాయతీలకు సంబంధించి గుమ్మాళ్లపల్లిలో, శుక్రవారం రఘుపల్లి, జాదారావుపేట, వీరాపూర్ గ్రామపంచాయతీలకు సంబంధించి జాదారావుపేట గ్రామ పంచాయతీలో భూ సేకరణ గ్రామసభలు ఏర్పాటు చేశామన్నారు. కాల్వల నిర్మాణం కోసం ఆయా గ్రామాల నుంచి 45.39 ఎకరాల భూసేకరణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రైతులు హాజరై అభ్యంతరాలు, అభిప్రాయాలు తెలిపారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : మంత్రి సీతక్క



నవతెలంగాణ -తాడ్వాయి

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మంత్రి సీతక్క అన్నారు. గురువారం రెండో రోజు మండలంలో పర్యటించి, ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల జూనియర్ కళాశాలను కలెక్టర్ దివాకర్ టిఎస్, ఐటీడీఏ పీఓ చిత్రమిశ్రా, గ్రంథాల చైర్మన్ బానోత్ రవిచందర్, వివిధ శాఖల అధికారులతో కలిసి 15 కంప్యూటర్లు కలిగిన ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. జిల్లాలో నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందిస్తున్నట్లు చెప్పారు. హాస్టల్ విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలన్నారు. కొన్ని నెలల కిందట పలు కంపెనీల సహకారంతో పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్ విద్యా బోధన అవకాశాలు మెరుగుపర్చామన్నారు. రానున్న రోజుల్లో ఆశ్రమ పాఠశాలలో సైతం కంప్యూటర్ విద్యా బోధన అందిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సులభతరంగా ఇంగ్లీష్ నేర్చుకునేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ములుగు మండలం జగ్గన్నపేట, తాడ్వాయి మండలంలోని ఆశ్రమ కళాశాలలకు అధికారికంగా అనుమతి వచ్చిందని చెప్పారు. రానున్న రోజుల్లో స్వచ్ఛంధ సంస్థల సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. పదిమందికి సహాయం చేసేలా, తల్లిదండ్రులు, ఇతరులు గౌరవించేలా ఉండాలని అన్నారు. ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, గ్రంధాలయ చైర్మన్ భానోత్ రవిచందర్, తహసీల్దార్ సురేష్ బాబు, ఎంపీడీఓ సుమన వాణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుహాసిని, ప్రధానోపాధ్యాయురాలు కోటే రేవతి, కంప్యూటర్ ల్యాబ్ ఇన్‌చార్జి సృజన, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుల్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా పరిశీలించారు. టీ హబ్, సెంట్రల్ డ్రగ్స్ స్టోర్, ఎన్‌సిడి సెంటర్, డైస్ బిల్డింగ్‌ను పరిశీలించారు. అనంతరం వైద్యులతో సమీక్షించారు. ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేయబోయే స్కాన్ మిషన్ కోసం ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో కలిసి పరిశీలించి టీ హబ్‌లో ఒక గదిని ఎన్‌సిడి సెంటర్ ఏర్పాటు చేసిన గదులను గుర్తించారు. టీ హబ్‌లో రోగుల పట్టికను పరిశీలించి పరీక్షల గురించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెంట్రల్ డ్రగ్స్ స్టోర్‌ను తనిఖీ చేసి నిల్వ ఉన్న మందుల గురించి అడిగి రిజిస్టర్‌ను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల మందులు, యాంటీ బయోటిక్స్ ఇతర అత్యవసర వ్యాక్సిన్లను, మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం డైస్ బిల్డింగ్‌ను పరిశీలించి నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు అనువుగా ఉంటుందో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆసుపత్రి సేవలు, సౌకర్యాలు, సిబ్బంది తదితర అంశాలపై చర్చించి నివేదికలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరిన్‌టెండెంట్ డాక్టర్ నవీన్‌కుమార్, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యుత్ సేవలు

- **ఇన్‌చార్జి ఏఈ రమేష్**

నవతెలంగాణ -తాడ్వాయి



మండలవ్యాప్తంగా ఏజెన్సీ వినియోగదారులకు మెరు గైన విద్యుత్ సేవలందించడానికి పగడ్బందీ చర్యలు తీసు కున్నట్లు విద్యుత్‌శాఖ తాడ్వాయి ఇన్‌చార్జి ఏఈ డి రమేష్ తెలిపారు. గురువారం ఆశన్నగూడ ఎల్లాపూర్‌లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. కాటాపూర్ సబ్ స్టేషన్ లో కూడా 3.15 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్(పీటీఆర్) ఏర్పాటు చేయడానికి పనులు ముమ్మరంగా సాగుతున్నా యని తెలిపారు. మండలంలో



చిన్న చిన్న సమస్యలను పరిష్కరించామని తెలిపారు. వేసవిలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉన్నందున పగడ్బందీ చర్యలు తీసు కున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఎలాంటి సమస్యలు వచ్చినా టోల్ ఫ్రీ నెంబర్ 1912లో సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ కూచన సతీష్, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా పాటించాలి

- **కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్**

నవతెలంగాణ -భూపాలపల్లి



ఏప్రిల్ నెలను మహనీయుల మాసం పాటించాలని, కుల వివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీ, శ్రామిక భవనంలో జరిగిన కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా విస్త త సమావేశానికి కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్కూరి శ్రీధర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా దేవేందర్ హాజరై మాట్లాడుతూ... శాస్త్ర సాంకేతిక రంగం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ నేటికీ కులవివక్ష కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కుల వివక్ష అంటరానితనాన్ని నిషేధిస్తూ రాజ్యాంగంలో పలు ఆర్టికల్స్ స్పష్టంగా పేర్కొన్నాయని తెలిపారు. రాజ్యాంగాన్ని అమలు చేసే పాలకులు ఈ అమానుష వివక్షను అరికట్టడంలో విఫలమయ్యారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా దళితులపై దాడులు, దౌర్జన్యాలు, లైంగికదాడులు, హత్యలు, సామూహిక లైంగిక వేధింపులు, సాంఘిక బహిష్కరణలు జరుగుతున్నాయని ఆరోపించారు. పండుగలలో కూడా వివక్షత పాటిస్తున్నారని అన్నారు. నేటికీ దళిత ప్రజా ప్రతినిధి దళిత ఉద్యోగి, దళిత విద్యార్థులపై నేటికీ ఏదో ఒక రూపంలో కుల వివక్ష వెంటాడుతోందన్నారు. ఈనెల 11న జ్యోతిరావు పూలే జయంతి, 14న అంబేద్కర్ జయంతి వరకు పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 15 నుంచి 31వ తేదీ వరకు కులవివక్షపై గ్రామాల్లో ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు నిర్వహిస్తున్నమని తెలిపారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని వారి స్ఫూర్తితో పోరాటాలు నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు లక్ష్మణ్, సురేష్, నిర్మల్, శ్రీధర్, నరసన్న, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల్యాప్తంగా గురువారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. ఎడతెరిపి లేకుండా 2గంటలకు పైగా గాలివాన వర్షం పడింది. దీంతో ఎత్తైన చెట్లు నేల వాలాయి. కొన్నిచోట్ల ఎత్తైన తాడిచెట్లు విద్యుత్ వైర్లపై పడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలందరూ వర్షం రాదని అనుకుంటున్నా తరుణంలో ఒక్కసారిగా ఆకాశం మే ఘావృతమై వర్షం పడింది. ఎక్కడ పిడుగులు పడతాయో అని రైతులు, కూలీలు హడలి పోయారు. మండలంలో సాగుచేసిన వరి పంటకు లక్నవరం నీరు అరకొరగా అందు తున్న తరుణంలో వర్షం ఆదుకుందని కొందరు రైతులు హర్షం వ్యక్తం చేశారు. కాగా, మరికొందరు కోతకు వచ్చిన వరి వర్షం వల్ల దెబ్బతింటుందని ం ఆందోళన చెందారు.



తాడ్వాయి : ఏజెన్సీలో గురువారం ఒక్కసారిగా వా తావరణం మారిపోయింది. ఆకస్మాత్తుగా ఈదురు గాలు లతో కూడిన వర్షం కురిసింది. కొన్ని గ్రామాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో కూడా వర్షం కురిసింది. కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. పొలాల్లో పని చేసే రైతులు; వ్యవసాయ కూలీలు, పశువులు, గొర్రెల కాపరులు చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని సంబంధ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

ఆగని మట్టి దందా... పట్టించుకోని అధికారులు

- **ఇదీ గణప సముద్రం చెరువు దుస్థితి**

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని గణప సముద్రం చెరువులో జేసీబీలతో భారీగా మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. దీంతో చెరువు గుంతలమయంగా మారి చెరువులోకి మత్స్యకారులు చేపలు పట్టేందుకు వెళ్దామన్నా దారి లేకుండా మారింది. అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో మట్టి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. గణపసముద్రం చెరువు, బుర్రకాయల గూడెం సమీపంలో భారీ తవ్వకాలు చేపడుతున్నారు. రాత్రి 12 తర్వాత మొదలుపెట్టి తెల్లవారుజామున 5 గంటలకు క్లోజ్ చేసుకుంటున్నారు. రాత్రి సమయంలో ట్రాక్టర్లతో మట్టి కొట్టడం వల్ల ట్రాక్టర్ల చప్పుడుతో నిద్ర లేని రాత్రులు గడుపుతున్నామని కాలనీవాసులు పేర్కొంటున్నారు. గత బుధవారం రాత్రి వెలుతుర్లపల్లి క్రాస్‌కు చెందిన ఒక వ్యక్తి రెండు జేసీబీలతో 20ట్రాక్టర్లతో ఇటుక బట్టీలకు, రియల్ ఎస్టేట్ భూములకు మట్టి తరలించారని, ఇలా రోజు ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజా అవసరాలను ఆసరా చేసుకున్న మట్టి మాఫియా రూ.800 నుండి రూ.1000కి ట్రిప్పు చొప్పున తీసుకొని ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నారనే ఆరోపణలొస్తున్నాయి. ఆది వారం, అధికారుల సెలవు దినాలను గుర్తించి చెరువుల్లో. కుంటల్లో మట్టి తవ్వకాలు చేపడుతున్నట్లు సమాచారం. ఎవరైనా ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించకపోవడం పట్ల అనుమానాలు తలెత్తుతున్నాయి. అధికారులు స్పం దించి మట్టి మాఫియా ఆగడాలు అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

మతతత్వ బీజేపీకి గుణపాఠం చెప్పాలి

- **రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్‌రెడ్డి**

నవతెలంగాణ-భూపాలపల్లి

మతతత్వ బీజేపీకి గుణపాఠం చెప్పాలని రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణరావు ఆదేశాల మేరకు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి 3వ వార్డులో 16వ వార్డు మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ అభియాన్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ... మహాత్మాగాంధీని, అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని బీజేపీ అవహేళన చేసేలా వక్రీకరించి మాట్లాడుతోందన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ను దేశం నుంచి తరిమికొట్టేందుకు ప్రజలంత సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్వతంత్ర పోరాటంలో ఈ దేశానికి పునాదులు వేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల పోరాటమే ఉంది తప్ప బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకుల పాత్ర లేదని గుర్తు చేశారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజల హక్కులను కాలరాస్తోందన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ దేశాన్ని నష్టాల ఊబిలోకి తీసుకుపోతుందన్నారు. స్వతంత్ర పోరాటం స్ఫూర్తితో మరో పోరాటానికి శ్రీకారం చుట్టాల్సిన



సమయం వచ్చిందని అన్నారు. కార్యక్రమంలో పట్టణ కోఆర్డినేటర్ మెంగాని అశోక్, పీసీసీ సభ్యులు దబ్బట రమేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చల్లూరి సమ్మయ్య,మాజీ కౌన్సిలర్లు సజ్జనపు స్వామి, పానుగంటి శ్రీనివాస్ హారిక, వార్డు కమిటీ అధ్యక్షుడు అరుణ్, రమణాచారి, పొనగంటి శ్రీనివాస్, తాటి అశోక్ గౌడ్, సుభాష్,ఎద్దు పుష్ప,పద్మ, ఇరాన్, పెరుమాండ్ల తిరుపతి, అశోక్, వార్డు కమిటీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య జీవితం స్ఫూర్తిదాయకం

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అన్నారు. గురువారం జిల్లాలోని హైదరాబాద్‌రోడ్ కళ్లెం కమాన్ వద్ద వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. భూమి, భుక్తి కొరకు, వెట్టి చాకిరీ విముక్తికోసం, దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఆధునిక సామాజిక పోరాటాలకు మార్గదర్శి అయ్యాడన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్రా వీరాస్వామి, కురుమ కుల సంఘం నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పొదల లవకుమార్ అన్నారు. ఛలో సెక్రటేరియట్ రాష్ట్ర కమిటీ వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా పోలీసులు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పొదల లవకుమార్ మాట్లాడుతూ హెచ్‌సీయు భూముల రక్షణ కోసం ఉద్యమిస్తుంటే పోలీసులు విద్యార్థులనుఅరెస్టు చేయడమంటనీ ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని విమర్శించారు.

యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. 400ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించుకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గొడుగు విద్యార్థి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భాస్కర్‌నాయక్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్ జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. భాస్కర్ నాయక్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావుడియా మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు భాస్కర్ గౌడ్, మొలుగూర యాకయ్య గౌడ్ తదితర పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రానికి చెందిన ఎదునూరి రమేష్ ఇటీవల అనారోగ్య సమస్యతో బాధపడుతూ మరణించారు. సందర్భంగా గురువారం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి అండగా కేమిడి సత్యనారాయణ 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో కేమిడి సాయి మల్లేశం కేమిడి వెంకటేష్ కేమిడి నరేష్ కేమిడి రమేష్ కేమిడి రాజు కేమిడి కిషన్ ఏదునూరి సోమ నరసయ్య ఏదునూరి వీరయ్య ఏదునూరి పెద్ద వీరయ్య ఏదునూరి సత్తయ్య ఏదునూరి అంజయ్య ఎదునూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను పరిశీలించిన ఎంపిడిఓ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఉపాధి హామీ కూలీ లు పనిచేస్తున్న దగ్గర ఎల్‌డీపీ పనులను గురువారం ఎంపిడిఓ జలంధర్ రెడ్డి తనిఖీ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలతోని ఎక్కువ మందితో పనికి రావాలని చెప్పడం జరిగినది. జాబ్ కార్డు ఉన్నవాళ్లు తప్పనిసరిగా ఉపాధి హామీ పనికి రావాలని కోరారు.

అందరికీ సన్న బియ్యం చేరాలన్నదే కాంగ్రెస్ ఆకాంక్ష



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంతా శ్రీకారం చుడుతున్న సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సూచనల మేరకు గురువారం పట్టణలోని 17వ వార్డులోని రేషన్‌షాప్‌లో సన్న బియ్యం 17వ వార్డు మాజీ కౌన్సిలర్ జక్కుల అనితా వేణుమాధవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, జక్కుల అనితా వేణుమాధవ్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు అధ్యక్షులు యండి కమాలుద్దీన్, పిట్టల సతీష్ బెజాడి కేశవులు, లగిశెట్టి శంకర్ లింగం, కడకంచి రాజు, మచ్చ సందీప్, కందుల చంద్రకళ, కెమిడి స్వప్న, కూరపాటి మాధవి, సులెఘం రాణి, బోనగిరి అండాలు, జంగిటి జయమ్మ, బాల నర్సమ్మ, మోటే రజిత, క్షిరాసాగర్ నర్సోజితో పాటు డీలర్ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : మండలంలోని కుందారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిడిఓ జలంధర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. లబ్దిదారులకు సన్నబియ్యం ను అందించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యువతి, యువకులు రాజీవ్ యువ వికాసంపై అవగాహన కల్పించారు.ఈనెల14వ తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకొని ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

పాలకుర్తి : రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం పేదలకు వరం లాంటిదని సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్ లు అన్నారు. గురువారం మండలంలోని తొర్రూరులో, పెద్దతండా (కె) లో వేరువేరుగా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కష్ణమూర్తి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా భాస్కర్‌నాయక్, చిలువేరు బాలరాజు, నాయకులు చిలువేరు సంపత్, గోనె కార్తీక్ రెడ్డి, ఐల య్య, బాలాజీనాయక్, రవి నాయక్, దస్రు నాయక్, డీలర్లు వెంకన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కొత్తపల్లి కి చెందిన బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇంచార్జీ గాదేపాక విష్ణుకి ఇటీవల ఆక్సిడెంట్ జరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటూ ఉండగా గురువారం మాజీ ఎ మ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజ య్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భాగ్యలక్ష్మి రా హుల్, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

సాగునీరు అందక, పంట నష్టపోయిన రైతులకు ప్రతీ ఎకరాకు రూ. 50వేల పంట నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. గురువారం స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిని అధికారులకు అందజేశారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ రెండు లక్షల రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని అన్నారు. యాసంగి పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించాలని అన్నారు. వ్యవసాయ అధికారులు సర్వే చేపట్టి అందుకు ఆధారంగా నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. దేవాదుల ప్రాజెక్టు, వరద కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు కోడెపాక యాకయ్య, ఎండీ షబానా, లింగనబోయిన కుమారస్వామి, నక్క యాకయ్య,నాయకులు శంషోద్దీన్, రాములు, లక్ష్మి, రజిత, మల్లయ్య, కుమార్, కొమురయ్య రాజు, మొగిలి, మోహన్, అశోక్, ఎల్లయ్య, సారయ్య పాల్గొన్నారు.

'రాజీవ్ యువ వికాసం'ను సద్వినియోగించుకోవాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. గురువారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని ఎంపిడిఓ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్‌యువవికాసం పథకం కింద ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 14వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తిగల వారు ఆన్‌లైన్‌లో **https://tgobm ms.cgg.gov.in** లో దరఖాస్తు చేసుకొని, అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రంలో అందజేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల మార్కింగ్ ప్రక్రియ, మోడల్ ఇంటి నిర్మాణ పనులపై ఆరా తీశారు. అనంతరం అదే మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆదాయ, కులధ్రువపత్రాల జారీకి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకుని ధ్రువపత్రాల జారీలో వేగంపెంచి త్వరితగతిన జారీ చేయాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎంపిడిఓ శ్రీనివాస్, తహసీల్దార్ మోసిన్ ముజ్తబా, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి వేడుకలను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీరామనవమిని పురస్కరించుకొని ఈనెల 6న వల్మిడీలో గల శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధికారులను, స్థానిక నాయకులను ఆదేశించారు. గురువారం మండలంలోని వల్మిడి లో గల శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వల్మిడి కళ్యాణ మండపంలో స్టేషన్ ఘన్పూర్ ఆర్డిఓ డిఎస్ వెంకన్న అధ్యక్షతన జరిగిన అధికారుల సమన్వయ సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ శ్రీరామ నవమి సందర్భంగా శ్రీసీతారామ చంద్రస్వామి కళ్యాణ వేడుకలకు హాజ రయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల, జిల్లా పంచాయతీ అధికారిణి స్వరూప రాణి, తహసిల్దార్ శ్రీనివాస్, ఇన్చార్జి ఈవో మోహన్ బాబు, పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ సంతోష్‌రెడ్డి, ఎంపీడీవో రాములు, ఎంపీ ఓ రవీందర్, డిఈలు సంధ్య, రామలింగ చారి, శ్రీనివాస్, ఏఈలు ప్రశాంతి, రణధీర్, వైద్యాధికారి సిద్ధార్థరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాకసత్యనారాయణ, మండల కాంగ్రెస్అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, చిలువేరు కష్ణమూర్తి, మహేందర్ రెడ్డి, భాస్కర్‌గౌడ్, రమేష్‌గౌడ్, చంద్రయ్య, రవి, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

దొడ్డి కొమరయ్య పోరాటం స్ఫూర్తిదాయకం

నిజాం నవాబుల ఆగడాలను ఎదురించి అమరుడైన దొడ్డి కొమరయ్య పోరాటం స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దొడ్డి కొమరయ్య 98వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచితంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య పాత్ర మరువలేనిది అన్నారు. దొడ్డి కొమరయ్య జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లావుడియా మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు నోముల సతీష్, గౌరెల కాపరుల సంఘం జిల్లా నాయకులు బైకాని ఐలేష్ యాదవ్, శోభన్, జిల్లా కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి మదర్, మల్యాల పరుశరాములు, బొమ్మగాని భాస్కర్ గౌడ్, మొలుగూరి యాకయ్య గౌడ్, గోనె మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : భూమి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరులైన దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగాద్దామని కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు,కొమురవెలి దేవస్థానం మాజీచైర్మన్ సెవెల్లి సంపత్ అన్నారు.గురువారం దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కురుమ సంఘం మండల అధ్యక్షుడు చంద్రమౌళి, నాయకులు కంచె రాములు, శేఖర్, సంపత్ భిక్షపతి, నర్సయ్య, ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, తహశీల్దార్ రవీందర్ పాల్గొన్నారు.

యూడీఐడీ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలి : కలెక్టర్

పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేయాలి

ఇసుక తరలింపు ట్రాక్టర్ లకు జీపీఎస్ ఖచ్చితంగా ఉండాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

యునిక్ డిసెబిలిటీ ఐడీ పోర్టల్ లో తప్పులు దొర్లకుండా వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ - సెర్ప్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఏపీఎంలు, సీసీలు, మీ-సేవా ఆపరేటర్ లు, దివ్యాంగుల అసోసియేషన్ సభ్యులతో యునిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ కార్డు సదరం (21డీ) క్యాంపులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యునిక్ డిసెబిలిటీ ఐడీ (యూడీఐడీ) కార్డుల జారీలో **www.swavalambancard.gov.in** వెబ్సైట్ ద్వారా కొత్త దరఖాస్తులను ఆహ్వానిస్తోందని, అలాగే ఇదే పోర్టల్ లో పీడబ్ల్యూడీ లాగిన్ మాడ్యూల్ లో దివ్యాంగులకు సంబంధించిన వివరాల్లో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ఈ పోర్టల్ లో దివ్యాంగుల పూర్తి వివరాలను ఎటువంటి తప్పులు లేకుండా స్పష్టంగా, అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, పీడబ్ల్యూడీ యాక్ట్ - 2016 ప్రకారం అనర్హులకు ఈ డిసెబిలిటీ కార్డులను ఇస్తే, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అంతకు ముందు వారందరికీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు. అనంతరం ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఏపీఎంలు, సీసీలతో ఇందిరమ్మ ఇళ్లు, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, పింఛన్లు, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, తదితరాలపై సమీక్షించారు.

ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 12 మండలాల్లోని ఎంపిక చేసిన గ్రామాల్లో ఇళ్ల నిర్మాణానికి మార్కింగ్, గ్రౌండింగ్ ప్రక్రియను సత్వరమే పూర్తిచేయాలన్నారు. అలాగే ప్రజాపాలన గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా సర్వేను, యాప్ లో వివరాల నమోదు వంటి వాటిని సత్వరమే పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక తరలింపులో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ఆయారూట్‌లలో సజావుగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఐకేపీల ద్వారా 157 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. వాటిలో అందుకు కావలసిన ప్యాడి క్లీనర్లు, గన్ని సంచులు, కాంటాలు, తదితర మౌలిక వసతులను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో డీఆర్డీఏ వసంత, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, గహ నిర్మాణ పీడీ మాత నాయక్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, తదితరులు పాల్గొన్నారు

ఎండిన పంటలకు రూ. 50వేల నష్టపరిహారం ఇవ్వాలి

- ఆర్డీవో కార్యాలయం ఎదుట రైతుల ధర్నా



నవతెలంగాణ-జనగామ

ఎండిన పంటలకు ప్రతి ఎకరానికి రూపాయి 50 వేలు నష్టపరిహారం అందిం చాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందునాయక్ డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎండిన పంటలకు ప్రతిఎకరాకు ఏమ్యూ రేషన్ చేసి రూ.50వేల నష్టపరిహారం ఇవ్వాలని, దేవాదుల ప్రాజెక్టు నుండి వరద కాలువల ద్వారా జిల్లాలోని చెరువు కుంటలు నింపి రైతుల పంటలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని ఏవో అండాలుకి అందజేశారు. ఈ సందర్భంగా ధర్మ బిక్షం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వేల ఎకరాలలో ఎండిపోతున్న రైతుల పంటలను ఏమ్యురేషన్ చేయించాలన్నారు. ఎండిన పంటలకు ప్రతి ఎకరాకు రూ. 50,000 నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలన్నారు.

జిల్లావ్యాప్తంగా కాలువల కోసం భూసేకరణ చేసి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వాటిని పూర్తి చేయకపోవడం వలన రైతాంగానికి రెండు విధాలుగా నష్టం జరు గుతుందన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను, కాలువలను పూర్తి చేసి రైతులకు నీళ్లు అందించాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సారయ్య, మంగ బీరయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఉర్సుల కుమార్, బోడ రాములు, నాయకులు కర్రె రాములు, కర్రె సత్తయ్య, కర్రె బీరయ్య, రామచొక్కం, సిద్ధి మల్లయ్య అసర్ల ఐల్లయ్య, కర్రె శ్రీశైలం, 20 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయంగా మారిన పాలకుర్తి చౌరస్తా

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రమాదాలకు నిలయంగా పాలకుర్తి రాజీవ్ చౌరస్తా మారడంతో స్థానిక ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. గత నెలలో రాజీవ్ చౌరస్తాలో బస్సు లారీ ఢీకొన్న ఘటన మరువకముందే ఇటీవలే కారు, టాటా ఏస్ ఢీ కొన్నాయి. రాజీవ్ చౌరస్తా విశాలంగా ఉండటంతో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనదారుల అతివేగమే ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ప్రమాదాలను నివారించేందుకు ఆర్‌అండ్‌బీ అధికారులు, స్థానిక పోలీసులు రంబుల్ స్ట్రిప్స్ ను ఏర్పాటు చేసిన ప్రమాదాలు ఆగడం లేదు. బుధవారం అర్ధరాత్రి స్టీల్ లోడుతో జనగామ వైపు నుండి విశాఖపట్నం వైపు వెళుతున్న లారీని సిమెంటు లోడుతో సూర్యాపేట నుండి హనుమకొండ వైపు వెళుతున్న లారీ రాజీవ్ చౌరస్తాలో ఢీకొనడంతో భారీ శబ్దం ఏర్పడింది. భారీ శబ్దంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో రెండు లారీలు ధ్వంసమయ్యాయని పోలీసులు తెలిపారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారుల్లో కదలిక రాకపోవడం గమనార్హం. ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు పోలీస్, ఆర్ అండ్ బి అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. వాహనదారుల అతివేగాన్ని నివారించేందుకు రాజీవ్ చౌరస్తాకు నాలుగు వైపులా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టారు. ఐదు ప్రమాదాలు జరిగిన తరువాతే అధికారులు స్పందించి ప్రమాదాలను నివారించేందుకు దిద్దుబాటు చర్యలు చేపట్టారని, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసేందుకు అడుగు ముందుకు వేశారని స్థానికులు తెలిపారు. రాజీవ్ చౌరస్తాలో స్పీడ్ బ్రేకర్లతో పాటు సిగ్నల్ ను ఏర్పాటు చేయాలని, నాలుగు వైపులా సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలని, డివైడర్లను రాజీవ్ చౌరస్తాకు సమీపం వరకు పొడిగించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. 2025లో పాలకుర్తి చౌరస్తాలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు చర్యలు చేపట్టి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రాణ నష్టం జరగకుండా ప్రాణాలను కాపాడేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నామని సిఐ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు దూలం పవన్ కుమార్, మేకల లింగారెడ్డి పాల్గొన్నారు.

జీపీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- కార్మికులు నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలి
- సీఐయూటీ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు



నవతెలంగాణ-జనగామ

ఈనెల 19వ తేదీలోపు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మిక ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సమ్మె నోటీస్ ను యూనియన్ జిల్లా నేతలు డిపిఓ స్వరూప కి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 ఏళ్లుగా గ్రామపంచాయతీలను నమ్ముకొని కనీస వేతనాలు కూడా లేని పరిస్థితుల్లో సేవలు అందిస్తున్నారని అన్నారు. వీరికి ఉద్యోగ భద్రత లేదని,

ప్రతి నెల వేతనాలు రాని పరిస్థితి ఉందన్నారు. ముఖ్యమంత్రిగారే స్వయంగా జనవరి నుండి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తానన్న హామీ ఇచ్చి నేటికి నెరవేర్చలేదన్నారు. గత ప్రభుత్వంలో ఇప్పటి మంత్రులు స్వయంగా కనీస వేతనాలు అమలు చేస్తానని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేస్తానని, ఉద్యోగ భద్రత కల్పిస్తానని 34 రోజుల సమ్మెసందర్భంగాఅనేక హామీలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలని అమలు చేస్తుందని మండిపడ్డారు. 51 జీవో సవరించాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలన్నారు. వారిని అలాగే పర్మినెంట్ చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా అనేక సమ్మెలు పోరాటాలు ధర్నాలు చేస్తున్న నిప్పుల మీద నీళ్లు చల్లిన విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఈనెల 19 తర్వాత ఏరోజు నుండై న రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళుతున్నామని, తక్షణమే కార్మికులు సమ్మెలోకి వెళ్లకముందే స్పష్టమైన ప్రకటన చేయాలని, యూనియన్ రాష్ట్రనేతలతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి నారోజు రామచంద్రం, జిల్లా నాయకులు పగిడిపల్లి మల్లేష్, తిప్పారపు యాకుబ్, జే.మహేందర్, ఆర్.కష్ణ, ఉమ్మగొని రాజేష్, రాపోలు రాజ్ కుమార్, ఠాకూర్ వివేక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఎస్డీఎఫ్ నిధుల నుండి రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం ప్రజలకు మౌలిక సదుపాయాలను అందించడమేనని తెలిపారు. శుద్ధమైన త్రాగునీరు అందించేందుకు ఈ వాటర్‌ప్లాంట్ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇది ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, ఉప్పుల సురేష్ బాబు, భువనగిరి యాకస్వామి, పులిగిల్ల వెంకన్న, కాడబోయిన గణేష్, ఇనుములనాగరాజు, రెడ్డిరాజుల రమేష్, ఓడపల్లి రవీందర్ గౌడ్, తీగల వెంకన్న, మల్లయ్య, కన్న సోమయ్య తదితరులు పాల్గొన్నారు

లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళ్యాణాలక్ష్మి షాది ముబారక్ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 39 మంది లబ్దిదారులకు 39 లక్షల 49,524 రూపాయల విలువ చెక్కులనుఅందజేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్, రామచంద్రునాయక్, భువనగిరి యాకస్వామి, పులిగిల్ల వెంకన్న, ఓడపల్లి రవీందర్ గౌడ్, పులిపంపుల భాస్కర్, కొంగరి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు .

ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో తరచుగా జరిగే ప్రమాదాలను నివారించేం దుకు ప్రణాళికను రూపొందించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పోలీసులను, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. గురువారం రాజీవ్ చౌరస్తాను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ చౌరస్తాలో తరచుగా ప్రమాదాలు జరగడం పట్ల ఆరా తీశారు. ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ చౌరస్తాలో సిగ్నల్ ఏర్పాటుతోపాటు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు, సర్కిల్ వెడల్పు తదితర అంశాలను పరిశీలించి నివేదికను అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్, మేకల లింగారెడ్డి, ఆర్ అండ్ బి డిఈ శ్రీనివాస్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

మండలంలోని వలిమిడి గ్రామానికి చెందిన నీరటి వీరస్వామి ఇటీవలే మతి చెందడంతో గురువారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మతుడి కుటుంబ సభ్యులు రామచంద్రు, వెంకన్న, సుగుణ లను పరామర్శించారు. వీరస్వామి మతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నీరటి చద్రయ్య, వాసూరి రవి, బీసు లలిత, బొబ్బల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో అందించాలి

నవతెలంగాణ-పాలకుర్తి

రాజీవ్ యువవికాసం కోసం ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకునే లబ్ధిదారులు వివరాలతో కూడిన దరఖాస్తు ఫారాలను ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీవో రాములు తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వకుండా తన వద్దే పెట్టుకోవడం లబ్ధిదారులుగా పరిగణలోకి రాదని తెలిపారు.

ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

స్టేషన్‌ఘన్‌పూర్ : హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, విద్యార్థి యూని యన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం తర పున తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా కన్వీనర్ మహ్మద్ యూనస్ అన్నారు. గురు వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హెచ్.సీ.యు భూముల రక్షణ కోసం వామపక్ష పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
శుక్రవారం ఏప్రిల్ 04, 2025
www.navatelangana.com

పాఠశాలకు ఆలస్యంగా హాజరైన ఉపాధ్యాయులకు మెమోజారీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని రాజీవ్‌నగర్ కాలనీ తండాలో పాఠశాలకు ఆలస్యంగా హాజరైన ఉపాధ్యాయులకు కాలేరు యాదగిరి సంజాయిషీ మెమో జారీ చేశారు. గురువారం ఆయన పాఠశాలకు తాళం వేసి ఉందన్న సమాచారం తెలుకుని వెళ్లి సందర్శించగా ఆ పాఠశాలలో పనిచేయుచున్న ఇద్దరు ఉపాధ్యాయులు పద్మశ్రీ, రాజు పాఠశాల సమయమునకు రాకుండా ఆలస్యంగా విధులకు హాజరైనట్లు నిర్ధారించుకొని, జిల్లా విద్యాశాఖాధికారి సూచనల మేరకు, సమయపాలన పాటించని ఇద్దరు ఉపాధ్యాయులకు సంజాయిషీ మెమో అందజేసి ఒకరోజు వేతనం తెలుపుదల చేస్తున్నట్లు తెలిపారు.



నిల్వ చేసిన ఇసుక సీజ్

8న వేలం పాట

నవతెలంగాణ-గార్ల

మండలంలోని ముల్కనూరు పంచాయతీ దుబ్బగూడెం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 30 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేసినట్లు తహసీల్దారు కృష్ణవేణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను గిర్దావర్ స్వప్న పరిశీలించి సీజ్ చేసినట్లు తెలిపారు. సీజ్ చేసిన ఇసుక ను ఈ నెల 8వ తేదీన ఉదయం 11:30గంటలకు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ప్రభుత్వ నిబంధనలను అనుసరించి వేలం పాట నిర్వహించనున్నట్లు చెప్పారు.



మార్కెట్లోనే కొనుగోలు చేపట్టాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

వే బ్రిడ్జిల మీద కొనుగోలు చేయొద్దని వ్యవసాయ మార్కెట్లోన్నే కొనుగోలు చేయాలని వ్యవసాయ మార్కెట్‌ను వాడుకుందామని కోరుతూ ఏఐసీటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ఆధ్వర్యంలోఎడ్లబండ్ల ర్యాలీ వ్యవసాయ మార్కెట్ నుండి అంబేద్కర్ సెంటర్ నుండి తిరిగి వ్యవసాయ మార్కెట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఏఐసీటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ వే బ్రిడ్జిల ద్వారా కొనుగోలు చేయడం మూలంగా ఎడ్లబండ్ల హమాలీలు,హమాలీలు, దడువాయిలు ఉపాధి కోల్పోతున్నారని ఇప్పటికైనా వ్యవసాయ మార్కెట్‌లోనే కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామ ప్రభాకర్ రెడ్డి,బానోత్ కిషన్,సామ శ్రీనివాస్‌రెడ్డి, ఆదిలక్ష్మణ్,సామ వెంకన్న, గుగులోతు భీమా నాయక్,వేల్పుల వెంకన్న,ఆంగోత్ లక్ష్మణ్ పాల్గొన్నారు.



వైకుంఠరథం ఉచితంగా అందించాలి

మున్సిపల్ డిఈకి వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చనిపోయిన వారికి అందించే వైకుంఠరథం 1000 రూపాయలు తీసుకునే పద్ధతిని తీసివేసి చనిపోయిన వారికి వైకుంఠ రథం ఉచితంగా అందించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ కోరారు.గురువారం మహబూబాబాద్ మున్సిపల్ డిఈ ఉపేందర్‌కు సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ గోదావరిఖని రామగుండం లాంటి ప్రాంతాలలో ఉచితంగా ఒక్క రూపాయికే తెల్ల రేషన్ కార్డు కలిగిన వారందరికీ ఉచితంగా ఒక రూపాయికే దహన సంస్కారాలు చేస్తున్నారని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కూడా తెల్ల రేషన్ కార్డ్ దారులు అందరికీ ఉచితంగా దహన సంస్కారాలు నిర్వహించాలని అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న స్మశాన వాటికల్లో బర్నింగ్ పాయింట్స్ ఏర్పాటు చేయాలని పెరుగు కుమార్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మహబూబాబాద్ డిఈ కి వినతి పత్రం అందించారు సానుకూలంగా స్పందించిన డిఈ పరిశీలిస్తామని తెలిపారు. కార్యకమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సభ్యులు రేషపల్లి నవీన్ చింత కుంట్ల వెంకన్న శ్రావణ్, అనిల్ కొత్త రఘునందన్ రెడ్డి పాల్గొన్నారు.



సాగునీటిపై ప్రతిపక్షాల విమర్శలు అవాస్తవం

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్

నవతెలంగాణ-తొర్రూరు

సాగునీటిపై ప్రతిపక్షాల విమర్శలు అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు.గురువారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ... వేసవిలో పంటలు ఎండిపోకుండా సాగునీరు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి కృషి చేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం నీరు విడుదల చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యేను బద్నాం చేసేందుకు బీఆర్ఎస్, బిజెపి నాయకులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మండలంలోని కస్నాతండాలో నీరు అందక పొలాలు ఎండిపోయాయని బిజెపి నాయకులు అవాస్తవాలు ప్రచారం చేశారని, మండలంలో పంటలు ఎండిపోకుండా ఎమ్మెల్యే ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరు అందించారని గుర్తు చేశారు. ఇప్పటికైనా పాలకుర్తి ఎమ్మెల్యే పై దుష్ప్రచారాలు మానుకోకపోతే నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, వివిధ గ్రామాల అధ్యక్షులు మోకాటి వెంకన్న, వెన్నెం సోమిరెడ్డి, ఎర్ర వెంకటరెడ్డి,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో సీటు పొందిన విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ విద్యార్థి పోతరాజు వరుణ్ తేజ్ ఇటీవల ప్రకటించిన నవోదయ ఫలితాలలో 6వ తరగతిలో ప్రవేశం పొందాడు. గురువారం పాఠశాల ఆవరణలో వరుణ్‌తేజ్‌ని పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ సన్మానించారు.ఈ సందర్భంగా యాకాంతంగౌడ్ మాట్లాడుతూ నవోదయ విద్యాలయంలో వరసగా ఐదు సంవత్సరాలు సీట్లు సాధించి జిల్లాలోనే ఏకైక విద్యాసంస్థగా శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, విద్యార్థి తల్లిదండ్రులు రమేష్, మౌనిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజన,ఆదివాసీలకు మూడు నవోదయ విద్యాలయాలు ఇవ్వాలి

- మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



మా గిరిజన ఆదివాసులకు మూడు నవోదయ విద్యాలయాలు ఇవ్వాలని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ డిమాండ్ చేశారు గురువారం పార్లమెంట్ జరిగిన జీరో అవర్‌లో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మహబూబాబాద్ పార్లమెంట్ సమస్యలపై మాట్లాడారు.తన నియోజకవర్గంలో గిరిజన, ఆదివాసీలతో పాటు ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ప్రజలు ఎక్కువగా ఉంటారని, వారు విద్యకి చాలాదూరంలో ఉంటారని ఆవేదన చెందారు. వారు అభివద్ధి చెందాలంటే చదువుకోవడం అవసరం అన్నారు. అందుకు అనుగుణంగా మూడు కొత్త నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేసి గిరిజన,ఆదివాసీ,ఏజెన్సీ ప్రజలను చదువుకు దగ్గర చేసి వారు ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని బలరాం నాయక్ కోరారు.

సంక్షేమం..అభివృద్ధిలో రాష్ట్రం సమపాలన

-ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

పలు గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

నవతెలంగాణ-మరిపెడ

అభివృద్ధి సంక్షేమాన్ని సమపాలనగా రాష్ట్రాన్ని నడిపిస్తూ ముందుకు తీసుకెళుతున్నామని ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. గురువారం మండలంలోని తానంచర్ల, బురహాన్‌పురం, గుండె పూడి, తదితర గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తహసిల్దార్ డి సైదులు, మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగాగుండెపూడి లోజరిగిన గ్రామసభలలో రామ్‌చంద్రనాయక్ మాట్లాడుతూ గత బీఆర్ ఎస్ ప్రభుత్వం ఎనిమిది వేల కోట్ల రూపాయలు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. పేదల ఆకలి తీర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారని తెలిపారు.

క్రమక్రమంగా సివిల్ సప్లై ద్వారా పేదలకు 13రకాల నిత్యవసరాల వస్తువులను త్వరలో పంపిణీ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు.మరిపెడ మండలానికి సుమారు 500కోట్ల రూపాయలు రైతులు ఎకౌంట్లో జమ చేశామన్నారు. రుణ సహాయం కింద మరిపెడ మండలానికి 23 కోట్ల రూపాయలను రెండు వందల అరవై మూడు మంది రైతులకు అందించామన్నారు. రైతు భరోసా కింద 85 లక్షల రూపాయలను 1005 మంది రైతులకు చెల్లించినట్లు పేర్కొన్నారు. బోనసు కింద 91 మంది రైతులకు 16 లక్షల రూపాయలను అందించామన్నారు. గుండెపుడి నుండి బురహాన్ పురం వరకు వెళ్లే తారు రోడ్డు నిర్మాణానికి కోటి యాభై లక్షల రూపాయలు టెండరు వచ్చిందని తెలిపారు 35లక్షల సిసి రోడ్లను గ్రామంలో అంతర్గతంగా నిర్మించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలు మల్లు, డోర్నకల్ నియోజకవర్గ యువ నేత నూకల అభినవ్‌రెడ్డి, జిల్లా మైనార్టీ నాయకులు ఎస్.కె అఫ్జల్, మాజీ సర్పంచ్ పానుగోత్ రామ్‌లాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎన్ శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, మాజీ ఎంపిటిసి ఉప్పలయ్య, నాయకులు పాల్గొన్నారు.

-తాగునీటి కొరత లేకుండా చూడాలి ..

మండలంలోని అక్కడక్కడ తాగునీటి కొరత ఉన్నట్టు ఆరోపణలు వస్తున్నాయని వాటిని నివారించాలని మిషన్ భగీరథ గ్రిడ్డు అధికారులకు ఎమ్మెల్యే



ఆదేశించారు. ఎండాకాలం తీవ్రతరం కావడంతో నీటి జలాలు అడుగంటిపోయి ప్రజలు నీటి కొరత రాకుండా చూడాలన్నారు.పైపు లీకేజీలు, తాత్కాలిక మరమ్మతులైన చేపట్టి తాగునీటి కొరత లేకుండా చూడాలని డిఈలు అనూష, స్వామి దాసులకు ఎమ్మెల్యే సూచించారు.

-ఉపాధి అవనీతిపై విచారణ చేయిస్తా

మండలంలోని పలు గ్రామాలలో మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనిచేసిన కూలీలకు డబ్బులు రావడం లేదని, పలు గ్రామాలకు చెందిన ప్రజలు గ్రామసభల సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా గుండెపుడిలో ఆ గ్రామంలో గత సంవత్సరం పనిచేసిన నేటికీ డబ్బులు రాలేదని గ్రామ సభకు వచ్చిన కొంతమంది ఉపాధి కూలీలు ఎమ్మెల్యే రామచంద్రనాయక్ వివరించారు. ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో జరిగిన సోషల్ ఆడిట్లో ఉపాధి పనులలో అవినీతి జరిగిందని నా దృష్టికి వచ్చిందని ఇప్పటికే నిలికుర్తి ఫీల్డ్‌అసిస్టెంట్ ని సస్పెండ్ చేయగా. ఎల్లంపేట ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

బయ్యారం : మండలంలోని జగ్గుతండా గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు ఉచితంగా అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి, మండల యూత్ అధ్యక్షులు మండ నాగరాజు, మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : పేద ప్రజల కడుపు నింపేదికి ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ప్రారంభించిందని డిప్యూటీ తాసిల్దార్ తరంగిణి తెలిపారు. మండల కేంద్రంలోని రేషన్ షాప్ డీలర్ మద్ది బుజ్జమ్మ షాపులో సన్న బియ్యం రేషన్ కార్డుదారులకు అందించి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రమాదేవి, చైతన్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : ఇనుగుర్తి మండల పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, లబ్ధిదారులకు ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రావుల మల్లేశం,వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టం యకమూర్తి, ఉపాధ్యక్షులు నిమ్మల వెంకన్న, మండల నాయకులు ఉమ్మగని ప్రభాకర్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు మల్లం యాకయ్య, మాజీ ఎంపీటీసీ కొమ్మనబోయిన భిక్షం, ఎస్.కె జాన్ మియా,శేరి శ్రీను,అరేందుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య అన్నారు. గురువారం మండలంలోని వెలికట్ట గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానికులతో కలిసి డిటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ప్రతి కంఠం దేవేందర్ రాజు మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, నాయకులు అనపురం వెంకన్నగౌడ్, యూత్ అధ్యక్షులు వీరమనేని రాజు, ఉపాధ్యక్షులు కుమార్, దీకొండ ఎల్లన్న సీనియర్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి నియోజకవర్గంలోని చర్లపాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి నాగిరెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎద్దు మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. పట్టణ కేంద్రంలోని రేషన్ షాపులలో డిప్యూటీ తహసిల్దార్ నర్సయ్యతో కలిసి ప్రారంభించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,డీలర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు కాంతాల సోమిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య జీనుగ సురేందర్ రెడ్డి, దొంగరి రేవతి శంకర్, కిషన్ యాదవ్, వెంకన్నయాదవ్, ముద్దసాని సురేష్, మనోహర్,జలగం వెంకన్న, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్,రేషన్ డీలర్లు,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మచారీ, ఇతర అధికారులతో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని ప్రశంసించారు. వెట్టి చాకిరీ, దోపిడీలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి అమరుడైన దొడ్డి కొమురయ్య సాహసాన్ని స్పూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారి బి. నరసింహస్వామి, మైనారిటీ, ఎస్.సి సంక్షేమ శాఖ అధికారులు బి.శ్రీనివాస రావు, శ్రీనివాస్, బి.సి కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : మండలంలోని చిన్న ముప్పారం గ్రామంలో యాదవ యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూత్ అధ్యక్షుడు కట్ల అనిల్ మాట్లాడారు. కార్యక్రమంలో యాదవ కుల పెద్దలు, యంగ్ స్టార్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గూడూరు : మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన పూర్తిగా తీసుకోవాలని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కురుమ



సంఘం జిల్లా అధ్యక్షులు చీర అశోక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు , కురుమ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

తొర్రూరు (దంతాలపల్లి) : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,నైజాం తూటాలకు నేల రాలిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా స్థానిక మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహశీల్దార్ కే.చంద్ర రాజేశ్వర్‌రావు, ఎంపీడీవో వివేక్ రామ్, ఎస్సై పిల్లల రాజు హాజరై దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దొడ్డి కొమరయ్య విగ్రహం ఏర్పాటు చేసే దిశగా సాగుతున్న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ అప్సర పాషా, దొడ్డి కొమరయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ప్రధాన కార్యదర్శి ఆవుల సురేష్ యాదవ్, గౌరవాధ్యక్షులు ఊడుగుల లింగయ్య యాదవ్, ఉపాధ్యక్షులు గుండాల ఐలయ్య యాదవ్, బొల్లు వీరన్న యాదవ్, మంగి రామ్మూర్తి యాదవ్, కొండ వెంకన్న యాదవ్, జటంగి బుచ్చయ్య యాదవ్, మంగి సంపత్ యాదవ్, వల్లపు కష్ట యాదవ్‌తో పాటు మండలంలోని యాదవ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భర్తను ప్రియుడి ద్వారా హత్య చేయించిన భార్య

ఇద్దరి అరెస్టు

జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ శివారు సినిపురం గ్రామ పరిధిలోని బోరింగ్‌తండా వద్ద హత్యకు గురైన పార్థసారధిని ఆయన భార్యా ప్రియుడు హత్య చేయించినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కే తెలిపారు. గురువారం మానుకోట టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏప్రిల్ 1న ఓ వ్యక్తి బోరింగ్‌తండా సమీపంలో చనిపోయి ఉన్నారని ఫిర్యాదు రాగా గుర్తు తెలియని వ్యక్తులు పార్థసారథి అనే వ్యక్తిని హత్యచేశారని హత్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తెలిపారు. విచారణ సమయంలో పార్థసారథి భార్య తాటి స్వప్నకు, గవర్నమెంట్ టీచర్ వెంకట విద్యాసాగర్ అనే వ్యక్తికి పరిచయం, అక్రమ సంబంధం ఉన్నాయని, ఈ విషయాన్ని పెద్ద మనుషుల సమక్షంలో పరిష్కరించకునేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ వారిద్దరూ ఆ సంబంధాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ విషయంలో భార్యాభర్తలకు చాలాసార్లు గొడవలు అయ్యాయి. ఈ విషయంలో అనుమానం వచ్చి పోలీసులు స్వప్న, సాగర్‌ను విచారించగా నేరం ఒప్పుకున్నారు. దీంతో స్వప్న, వెంకట విద్యాసాగర్‌ను అరెస్ట్ చేసి మిగిలిన వారి కోసం పోలీస్



బృందాలు వెతుకుతున్నట్లు తెలిపారు.

బాధితులకు అండగా భరోసా

భరోసా సెంటర్ నుండి బాధితులకు అందవలసిన తక్షణ సహాయం కింద ఎనిమిది మంది బాధితులకు మొత్తం అరవై అయిదు వేల రూపాయలు(65000) చెక్కులు మరియు ఒకరికి కుట్టు మిషను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అందజేశారు.గురువారం భరోసా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతిరావు, భరోసా ఇంచార్జి ఎస్సై ఝాన్సీ, భరోసా టీం జ్యోష్ణ, సాహిత్య, జయశ్రీ,బేబీ,పార్వతి,రేణుక, మౌనిక పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధన కోసం పోరాడాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మార్కెట్ యార్డ్, మిల్లులు, ట్రేడింగ్ కంపెనీలో పనిచేసే దడువాయి,హమాలి, కూలీ , బండి హమాలి కార్మికుల పని కోల్పోతున్న దష్ట్యా కార్మికుల హక్కుల రక్షణకై హమాలీ యూనియన్ పట్టణ అధ్యక్షులు మిట్ట గడుపుల వెంకన్న అధ్యక్షతన చేపట్టిన రాస్తారోకోను ఉద్దేశిస్తూ శివ్వారపు శ్రీధర్ మాట్లాడారు. కే సముద్రం మార్కెట్ యార్డుకు ఉన్నతమైనటువంటి పేరు కలిగిన మార్కెట్టు దేశంలోనే ప్రధానమంత్రి ఎక్సెంట్ అవార్డు పొందిన మార్కెట్‌ను రక్షించుకుని కార్మికుల పని కోల్పోకుండా కాపాడుకునే బాధ్యత అందరి పైన ఉందని రైతుల క్రయవిక్రయాలు మార్కెట్లోనే జరిగే విధంగా చర్యలు తీసుకునే విధంగా అధికారులు ప్రత్యేక చొరవతో మార్కెట్ను కాపాడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వే బ్రిడ్జ్‌ల వద్ద కాంటాలు జరగడం మూలాన దడ్వాయికి, హమాలీకి కూలికి బండ్ల కార్మికులకు తీవ్రమైనటువంటి నష్టం జరుగుతున్నదున



కార్మికుల ఐక్యమై హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలి సంఘం నాయకులు మండల అధ్యక్ష కార్యదర్శులు బట్టు నాగేశ్వరరావు, కొట్టం అంజయ్య, ఐఎఫ్‌టియు నాయకులు బట్ట మేకల రాజు, బండి రాజు, దడువాయి యూనియన్ నాయకులు ఆంగోత్ మంగిలాలు, సింగిరెడ్డి కృష్ణ, నాగేంద్రబాబు, బేతి రాజు, మోటపోతుల శ్రీను,హమాలీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి సీతక్కకు వినతి

నవతెలంగాణ-కొత్తగూడ

వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ మంత్రి సీతక్కను గురువారం ములుగు క్యాంప్ కార్యాలయంలో కొత్తగూడ మండల కమిటీ (ఐజేయు) సభ్యులు కలిసివినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రజా పాలనలోనే వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన వర్కింగ్ జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇళ్ల స్థలాల మంజూరు,ఆరోగ్యశ్రీ ,హెల్త్ కార్డుల మంజూరు, వర్కింగ్ జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించేలా సీఎం రేవంత్‌రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి సారథ్యంలో విధివిధానాలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షుడు ఎస్. కె .సల్మాన్ పాషా, జిల్లా నాయకులు శెట్టి పరశురాం, మహమ్మద్ అజ్మీర్, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, దేశ వెంకటేశ్వర్లు, మండల ప్రచార కార్యదర్శిలు తీగల ప్రేమ్ సాగర్, ఈక నరేష్, ఉబ్బని శ్రీహరి, గంగిశెట్టి రాకేష్ వర్మ, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, యూనియన్ నాయకులు చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, తాటి సుదర్శన్, బిక్షపతి, గట్టి సుధాకర్, అశోక్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయంలో...

రేషన్ షాపుల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-తొరూరు (దంతాలపల్లి)

దంతాలపల్లి మండలాలలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని, రేషన్ దుకాణాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ యువశక్తి పథకం ద్వారా ఆన్లైన్లో, ఆఫ్ లైన్‌లో వచ్చిన దరఖాస్తు వివరాలను పరిశీలించారు. విద్యార్థులకు కావాల్సిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని అధి కారులను ఆదేశించారు. దంతాల పల్లి ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. మండలాలలోని బీరిశెట్టిగూడెం, జయ్యారంలో రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీని పరిశీలించారు. రేషన్ దుకాణం ద్వారా పంపిణీ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్ కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిష్టర్ ను తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధి కారులను ఆదేశించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం ఏప్రిల్ 04, 2025

బోరు బావులు మంజూరు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని మల్లారం, రావులపల్లి గ్రామాల్లో వేసవిలో తాగు నీటి సమస్య తలెత్తకుండా ఉండాలని డీఎంఎఫ్టి నిధుల ద్వారా నాలుగు బోర్ బావులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించినట్టు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గురువారం బోర్ బావులకు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నేరేడుకొమ్మ రాజేశ్వర్ రావు,భూపాలపల్లి జిల్లా కార్యదర్శి అవిర్నేని రూపేష్ రావు, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు లింగన్నపేట మురళి, మాజీ ఎంపీటీసీ ఆవిర్నేని ప్రకాష్ రావు, మాజీ ఎంపీటీసీ భూక్యా రాజునాయక్, మాజీ గ్రామ అధ్యక్షులు రెవెల్లి లింగయ్య, మాజీ వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్లు అప్పగింత : ఎస్సై

నవతెలంగాణ-గణపురం

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు ఫోన్లు పోగొట్టుకోగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోయిన ఫోన్లను గురువారం బాధితులకు అప్పగించినట్లు ఎస్సై రేఖ అశోక్ తెలిపారు. కర్కపల్లి గ్రామానికి చెందిన తూముల రాకేష్, బుర్రకాయలగూడెం గ్రామానికి చెందిన బూర రాములు, గణపురం గ్రామానికి చెందిన దండుగుల గణేష్, కొండాపూర్ గ్రామానికి చెందిన మామిడి జనార్దన్, బుద్దారం గ్రామానికి చెందిన మహమ్మద్ షబానా మొబైల్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇచ్చారు. వాటిని బాధితులకు అప్పగించినట్లు తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు ఎవరికైనా మొబైల్స్ దొరికితే పోలీస్ స్టేషన్‌లలో అప్పజెప్పాలన్నారు.

చింతకానిలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ప్రచారం

నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)



కాటారం మండలంలోని చింతకాని గ్రామంలో ఏఐసీసీ, టీపీసిసి ఆదేశాలు, తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్ర మాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,గ్రామ వీధుల్లో పర్యటిం చారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సందేశంను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా పలు వురు నాయ కులు మాట్లాడుతూ మహాత్మాగాంధీ, అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించు కుందామన్నారు. ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందని, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్త తంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ సెల్,ఎస్టీ సెల్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్



రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు, అంబట్‌పల్లి మాజీ సర్పంచ్ విలాస్‌రావు ఆధ్వర్యంలో శ్రీపాద జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పా టు చేశారు. 40 జట్లు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్ అంబట్‌పల్లి, దమ్మూరు టీంలు తలపడగా విజేతగా దమ్మూరు జట్టు విజయం సాధించింది. గెలుపొం దిన టీం సభ్యులకు శ్రీపాద ట్రస్టు చైర్మన్, యువనేత దుద్దిళ్ళ శ్రీను బాబు చేతుల మీదగా బుధ వారం రాత్రి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో బ్లాక్ అధ్యక్షులు కోట రాజబాబు, మాజీ జెడ్పీటీసీ రాజిరెడ్డి, డివిజన్ యూత్ అధ్యక్షులు చీమల సందీప్, మహిళా ఉపాధ్యక్షురాలు సుగుణ, ఎస్సి సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు, సీనియర్ నాయకులు గుడాల శ్రీనివాస్ కట్కాం అశోక్, మహిళా అధ్యక్షురాలు సత్తమ్మ పాల్గొన్నారు.

ఎలికేశ్వరంలో ఇందిరమ్మ ఇండ్ల విచారణ

నవతెలంగాణ-మహదేవపూర్



జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలోని ఎలికేశ్వరం గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల విచారణ చేపట్టారు. మండల ప్రత్యేక అధికారి డీఎల్‌పీఓ వీరభద్రయ్య, ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు, ప్రసాద్, గ్రామ కార్యదర్శి గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్టు పైనుండి కింద పడి గీతా కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-గణపురం



తాటి చెట్టు పైనుండి కిందపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన గణపురం మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. స్థా నికులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన గడ్డమీది వెంకటేశ్వర్లు రోజు మాదిరిగా ఉదయం తాటి చెట్టు ఎక్కేందుకు వెళ్లాడు. తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుకున్న గుయ్యి ఊడిపోయి పై నుండి కిందపడి గాయాలపాలయ్యాడు. తోటి కార్మికులు మండల కేంద్రం లోని హాస్పిటల్‌కు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ లోని గార్డెన్ హాస్పిటల్‌కు తరలించారు. వెంకటేశ్వర్లు కు ప్రక్కటేముకలు, తొంటెముక, వెన్నుముక,భుజం ఎముకలతో పాటుగా కాలు విరిగినట్లు తెలిపారు. నిరుపేద గీత కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదు కోవాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని శివశంకర్ గౌడ్. గౌడ సంఘం అధ్యక్షుడు మాదాసు రవి గౌడ్, జిల్లా నాయకులు మోటపో తుల చందర్‌గౌడ్, మాజీ అధ్యక్షులు కుమార్‌గౌడ్, శంకర్‌గౌడ్ డిమాండ్ చేశారు.

ఇప్ప పూల సేకరణకు వెళ్ళి మహిళ మృతి

నవతెలంగాణ-మహదేవపూర్



ఇప్ప పూల సేకరణకు వెళ్లిన మహిళ మృతిచెందిన ఘటన మహా ముత్తారం మండలంలోని బోర్లగూడెంలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన ఎస్టి నాయకపు భీముని లక్ష్మి(50) ప్రతిరోజు లాగే ఇప్ప పూల సేకరణకు వెళ్ళింది. మధ్యాహ్నమైన తిరిగి ఇంటికి రాకపో వడంతో కుటుంబ సభ్యులు అడవిలోకి వెళ్ళి వెతుకగా ఇప్పచెట్టు కిందనే మృతి చెంది ఉంది. దాహంతోనే చనిపోయిందని పలువురు అంటున్నారు. అటవీ ఉత్పత్తుల సేకరణకు వెళ్ళి అకాల మరణం పొందిన భీముని లక్ష్మి కు టుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మృతురాలి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఆదివాసీ సంఘం నాయకులు పొలం రాజేందర్ కోరారు. గిరి జన సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదుకోవాలని టీడీపీ నాయకులు అందే భాస్కర్ చారి, మాజీ ఎంపీటీసీ కోరారు.

దొడ్డి కొమురయ్య ఆశయాలు నెరవేర్చాలి

యాదవ సంఘం నాయకులు

నవతెలంగాణ-మహదేవపూర్



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆశ యాలను నెరవేర్చాలని యాదవ సంఘం నాయకులు కోరారు. మహాదేవ పూర్ మండలంలోని రాపల్లి కోట గ్రామంలో గురువారం సాయంత్రం దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. రైతుల హక్కుల కోసం దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం చిరస్మరణీయమని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల మాజీ గౌరవ అధ్యక్షులు కాట్రేవుల లచ్చయ్యయాదవ్, రాపల్లి కోట గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు పంచిక మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ బట్టి శ్రీశైలం యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కల్లా గట్టయ్యయాదవ్, కుల సంఘాల నాయ కులు వెంకటస్వామియాదవ్, దేవేంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వదీప్తి పాఠశాల 9వ వార్షికోత్సవం

పలువురిని అలరించిన చిన్నారుల నృత్యాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని కొయ్యూర్ గ్రామ పరిదిలో ఉన్న విద్యదీప్తి ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల 9వ వార్షికోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎం.కె సదర్శనన్ గురువారం తెలిపారు. ముఖ్య అతిథిగా కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకోవాలని సూచించారు.ప్రాథమిక చదువులే భవిష్యత్ కు మూలమన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్స్‌పాల్ మెర్సి వర్గీస్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదపుటంచుల్లో ప్రయాణం !



- ప్రైవేట్ వాహనాల ఇష్టారాజ్యం
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లతోపాటు ఆయా గ్రామాల్లో ప్రజలు ఎక్కువగా ప్రైవేట్ వాహనాలపై ఆధారపడి ప్రయాణం సాగిస్తుంటారు. కాగా, ప్రైవేట్ వాహనాలపై అధికారులు ద ష్టి సారించకపోవడంతో పరిమితికి మించి ప్రయాణికులతో నడుపడం వల్ల ప్రయాణికుల ప్రాణాలు గాల్లో దీపాల్లాగా మారుతున్నాయి. వాహనాలకు ఉండే పేపర్లు, డ్రైవింగ్ లైసెన్స్‌లు తదితర అంశాలు కలిగి ఉండాలనే నింబంధనలు పాటించడం లేదు. దీంతో ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్ర నష్టాలను చవిచూడాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. పట్టణాల్లో, గ్రామాల్లో వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ఇష్టారీతిన వాహనాలను నడుపడం వల్ల ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఎక్కువగా డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు ఆటో, జీప్, టాటామ్యాజిక్ వంటి వాహనాలను నడువుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. జీప్లో సీట్ కెపాసిటీ ఏడుగురు, చిన్న ఆటోలో నలుగురు, పెద్ద ఆటోలో ఏడుగురు, టాటా మ్యాజిక్‌లో ఏడుగురు ప్రయాణికులు ప్రయాణించాల్సి ఉంటుంది. కానీ, అందుకు విరుద్ధంగా 20 మందికి తగ్గకుండా ప్రయాణికులను ఎక్కించుకుని వాహనాలను నడుతున్నారు. వ్యవసాయానికి వాడాల్సిన ట్రాక్టర్లను సైతం వంట పొలాల్లో పని చేసే దినసరి కూలీలను తరలించేందుకు వినియోగించడంతో ప్రమాదవశాత్తు పడిపోయిన సంఘటనలు చాలానే ఉన్నాయి. ఇలా ప్రతీ సంవత్సరం ఆటో, జీపులతో ప్రమాణాలు చోటుచేసుకుంటున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించకంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కాలం వెల్లిన వాహనాలతో ముప్పు..

గ్రామాల్లో ఎక్కువగా కాలం చెల్లిన వాహనాలనే తక్కువ ధరకు తీసుకొచ్చి వాడడం వల్ల వాతావరణంపై తీవ్ర ప్రభావం పడుతోంది. కాలం చెల్లిన వాహనాలలో ఎక్కువగా కార్బన్ మోనాక్సైడ్ విడుదల కావడం వల్ల వాతావరణాన్ని కలుషితమై మానవాళిపై ఎక్కువగా ప్రభావం రూపేరుతోంది. ఆర్టీవి, పోలీస్ అధికారులు నామమాత్రపు తనిఖీలతో పట్టించుకోకపోవడం వల్ల వాహనాల వినియోగం విచ్చలవిడిగా కొనసాగుతోంది. అధికారులు వాహన చట్టాన్ని విధిగా అమలు చేస్తే చాలా పేను ప్రమాదాలను నివారించవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

> **నిబంధనలు పాటించాలి**
>
> గ్రామాల్లో తిరిగే ఆటోలు,టాటామ్యాజిక్ డ్రైవర్లు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. ఓవర్లోడ్లతో వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకుంటాం. ప్రతీ డ్రైవర్ తప్పని సరిగా లైసెన్స్ ను కలిగి ఉండాలి. వాహనాల పేపర్లు కలిగి లేని చట్టల ప్రకారం సీజ్ చేస్తాం.
>
> **: వడ్లకొండ నరేష్, కొయ్యూర్ ఎస్ఐ**

వడదెబ్బ బాధితులకు సకాలంలో వైద్యం అందించాలి

- డీఎంహెచ్ఓ గోపాల్‌రావు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



వడ దెబ్బకుగురైన బాధితులు ఆస్పత్రికి వచ్చిన సమయంలో వైద్యులు నిర్లక్ష్యం వహించకుండా తగు సమయంలో వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్ఓ గోపాల్‌రావు తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్య మిషన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఏటూరునాగారం మండలం రొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పరిశీలించారు. ఆశాలు, ఆసుపత్రి సిబ్బందితో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో గోపాల్‌రావు మాట్లాడారు. ఎండ తీవ్రతకు కలిగే ఆరోగ్య సమస్యల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. వాంతులు విరోచనాల నిరోధక మందులను, ఐవి ఫ్లూయిడ్స్‌ను నిల్వ ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఇసుక క్వారీలలో, మిర్చి తోటలలో పనిచేసే కూలీలు, వ్యవసాయ కూలీలకు ఎండ తీవ్రతకు తీసుకునే జాగ్రత్తల పట్ల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అవగాహన కల్పించాలని తెలిపారు. అంగన్‌వాడీ సెంటర్లలో, పాఠశాలలలో, ఉప కేంద్రాలలో, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను, ఐవీ ఫ్లూయిడ్స్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సుమలత, పర్యవేక్షకురాలు గంగ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ లింగారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి విద్యారంగ సమస్యలు పరిష్క రించి, సమూలమార్పులు తీసుకు రావాలని డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ లింగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో జిల్లా అధ్యక్షులు పి రమణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో లింగారెడ్డి మాట్లాడా రు. నాడు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విద్యారంగ విధానాలను ఆహ్వా నించామని, కానీ నేటికీ అమలులోకి తీసుకురావడం లేదని విమర్శించారు. బడ్జెట్లో 20శాతం నిధులు, సీపీఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు, పీఆర్సీ అమలు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, తదితర వాటిని విస్మరించిందని అన్నారు. గత ప్రభుత్వంలో మన ఊరు మనబడి, మనబస్తీ మనబడి పథకం కింద మంజూరైన పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని. వాటిని వెంటనే కొనసాగించి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జీవో 317 ఉపా ధ్యాయులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని పేర్కొన్నారు. ప్రాథమిక విద్యారంగం బలోపేతం కావాలంటే తరగతికో ఉపాధ్యాయుడు ఉండాలిన, తరగతికో గది ఉండాలన్నారు. ఇప్పటికైనా విద్యారంగాన్ని బలోపేతం చేయా లని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు జి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శిలు ఈ వీరేశం, బి తిరుపతిరెడ్డి, ఎస్ వీరయ్య, రాష్ట్ర కౌన్సిలర్ ఏ లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు

6న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

రామాలయంలో పసుపు దంచుడు కార్యక్రమం

- కనువిందుగా గోటితలంబ్రాలు తరలింపు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



ఈనెల 6వ తేదీన శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం పసుపు దంచుడు కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు, మహిళా సందర్శకులు నిర్వ హించారు. ఆలయ చైర్మన్ అలువాల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ముత్తయిదువలు కలిసి పసుపుకొమ్ములను దంచి పసుపు తయారు చేసి పూజా కార్యక్రమాలను చేపట్టామన్నారు. మహిళలకు ఆలయ నిర్వాహకులు వాయినాలను అందజేశారు. దీంతో ఆలయం సందడిగా మారింది.

భద్రాచలం నుంచి తలంబ్రాలు

భద్రాచలంలోని సీతారాచంద్రస్వామి దేవస్థానం నుంచి గోటితో ఒలిచి ప్రత్యేకంగా పూజలు చేసిన గోటితలంబ్రాలను ఊరేగింపుగా మండల కేంద్రంలోని రామాలయానికి భక్తులు, ఆలయ నిర్వాహకులు గురువారం సాయంత్రం తీసుకువచ్చారు. గోటి తలంబ్రాలకు ప్రత్యేక పూజలను అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వర్‌రావుశర్మ జరిపించారు. అనంతరం ముత్తైదులంతా కలిసి గోటి తలంబ్రాలతో పాటు సీతారాముల కల్యాణం కోసం మరికొన్ని తలంబ్రాలను కలిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరేగింపులో మహిళలు కోలాటం వేస్తూ నత్యాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అలువాల శ్రీనివాస్, దీన బాంధువస్వామి, కత్తెర శ్రీనివాస్, వేణుగోపాల్ లాహెూటి, పోగుల లక్ష్మీనారాయణ, చెన్న రాంబాబు, గడ్డం వినయ్, చిత్తుబొత్తుల సదానందం, ఎగ్గడి జగదీష్, తాడూరి రఘు, శశి, శివ, తదితరులు పాల్గొన్నారు.



పేదలకు వరం 'సన్న బియ్యం పంపిణీ'

కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మామిండ్ల రాజు

నవతెలంగాణ-భూపాలపల్లి

పేదలకు వరం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అని పెద్దాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మామిండ్ల రాజు అన్నారు.గురువారం భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో డీలర్ అజ్మీర్ హేమ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్నారన్నారు.మహిళలకు నిరుద్యోగులకు రైతులకు ,కూలీలకు ఎన్నో పథకాలను తీసుకొచ్చి ఆదుకుంటున్న ఘనత రేవంత్‌రెడ్డి కే దక్కిందన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర మంత్రి సీతక్క 15 నెలలు గడిచిన కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను కోట్లాది రూపాయలను తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సుకూర్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు మడ్డి కిషోర్, కిసాన్ సెల్ అధ్యక్షులు గట్టు మహేందర్, బీసీ సెల్ అధ్యక్షులు దబ్బెట్ల తిరుపతి, సీనియర్ నాయకులు తోడేటి విజేందర్, కత్తి తిరుపతి, తాళ్లపల్లి హరీష్, పైతరి సాంబయ్య, తాళ్లపల్లి రమేష్, గుండ గాని రాజు, ఎస్టీ సెల్ అధ్యక్షులు బిస్కుల పైడి, మూల రవి,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వాల ఉత్తర్వులు జిల్లాలో అమలు చేయాలి

- ఫిబ్రవరి నెల పెండింగ్ వేతనం చెల్లించాలి : సీఐటీయూ

నవతెలంగాణ - ములుగు



ఇటీవల అంగన్‌వాడీలను ఎలక్షన్ సర్వే లాంట నాన్ స్కీం వర్క్స్ పనుల్లో ఇన్వాల్వ్ చేయకూడదంటూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఉత్తర్వులను జిల్లాలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని, ఫిబ్రవరి నెల పెండింగ్ వేతనం విడుదల చేయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. గురువారం కలెక్టర్ కార్యాలయంలో, డీడబ్ల్యుఓ శిరీషకు వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 11 జిల్లాలకు మినహా మిగతా అన్ని జిల్లాలకు ఫిబ్రవరి నెల వేతనం ఇచ్చి ములుగు జిల్లా అంగన్వాడీలకు ఇవ్వకలేదన్నారు. దీంతో తెలుగు పండుగ ఉగాదికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని అన్నారు. పోషన్ ట్రాకర్ సంబంధించిన బిల్లులు రిటైర్మెంట్ పీరియడ్‌కి ముందు డ్యూటీలో ఉన్న అంగ న్వాడీలకు కూడా ఇవ్వాలని అన్నారు. ఫోన్లు సక్రమంగా పనిచేయకపోవడం వలన ఓషన్ ట్రాకర్ లాంటి ఆన్లైన్ పనులు, ఫోటో అప్లోడ్ చేయడంలో లోపం జరుగుతుందని అన్నారు. 5జి ఫోన్లు ఇచ్చి నెట్వర్క్ లేని చోట అంగన్వాడీలపై ఒత్తిడి లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే సమ్మక్క, జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మారాణి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, సరిత, సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ సాక్షిగా ప్రోటోకాల్ ఉల్లంఘన

నవతెలంగాణ-మంగపేట



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు అత్యుత్సాహంతో కలెక్టర్ సాక్షిగా ప్రోటోకాల్ విస్మరించారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతల జోక్యం అత్యుత్సాహం కారణంగా వేదికపై ఉండాల్సిన అధికారులు వేదిక ముందు నిల్చోవాల్సిన పరిస్థితిలు నెలకొన్నాయి. గురువారం మండలంలోని కమలాపురం ఎస్సీ కాలనీలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. కాగా మంత్రి సీతక్క ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించింది. అధికారులు వేదిక పైకి జిల్లా కలెక్టర్ పౌరసరాఫరాల అధికారితో పాటు ఇతర అధికారులను ఆహ్వానిం చారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజకీయ ప్రముఖులను ఆహ్వానించక పోయిన ప్పటికీ వారు వేదిక పైకి ఎక్కి అధికారులకు కేటాయించిన సీట్లలో వారే కూర్చుని ప్రోటోకాల్ ఉల్లంఘించారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ఈ చర్య వల్ల గత్యం తరం లేని పరిస్థితుల్లో ఎంపీడీవో, ఎంపీవో ఇతర అధికారులు సామాన్య ప్రజల్లో ఎండలో నిల్చోవాల్సిన దుస్థితి నెలకొంది. అధికార పార్టీ నాయకుల చర్యలతో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అధికారులు ప్రజలకు తెలియజేసే అవకాశం కూడా లేకుండా పోతుందని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. కాం గ్రెస్ పార్టీ నాయకుల చొరవ అతి చూస్తుంటే అధికారులు కూడా ఆ పార్టీ నాయకులకు దాసోహమయ్యారా లేక కాంగ్రెస్ నాయకుల అధికార బలమా అహంకారమా అని ప్రతిపక్షాల నాయకులు చర్చించుకుంటున్నారు.

రూ.25వేల విలువైన గంజాయి స్వాధీనం

నవతెలంగాణ-మంగపేట

సుమారు రూ.25000 విలువచేసే గంజాయిని పట్టుకుని స్వాధీనం చేసుకు న్నట్లు ఎస్సై టివిఆర్ సూరి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని పోలిస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై వివరాలే తెలిపారు. కమలాపురం రామన్నగూడెం క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అను మానస్పదంగా కుమ్మరి మోహన్ రావు కనిపించాడు. పోలీసులు విచారించి తనిఖీ చేయగా అతని వద్ద 475 గ్రాముల పొడి గంజాయి ప్యాకెట్, ఒక ఫోన్ ఉంది. వాటిని స్వాధీనం చేసుకుని విచారించగా నిందితుడు ఏటూరు నాగారం మండలం శంకర్రాజు పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి నారాయణ కుమారుడని తెలిసినట్లు ఎస్సై సూరి వెల్లడించారు.

శ్రీనుబాబు పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాముత్తరం మండలం బొర్లగూడెం గ్రామంలో బాలాజీ దేవాల యంల,శ్రీనివాస కళ్యాణం, బోగు బండారులో గురువారం దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, వర్షాలు సకాలంలో కురిసి రైతులకు అధిక దిగబడులు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం, కాటారం, మహాదేవపూర్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నేడు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం : జిల్లా అధ్యక్షులు సాదు రఘు

నవతెలంగాణ - ములుగు



నేడు ఉదయం 10:30గంటలకు రైతు వేదిక ములుగు నందు ములుగు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సర్వసభ్య (జనరల్ బాడీ) సమావేశం నిర్వహించబడుతుందని జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు సాదు రఘు బుధవారం తెలి పారు. జిల్లాలోని ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు, ప్రాథమిక మహిళ మత్స్య పారిశ్రామిక సంఘాలు, గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు, ఫిషింగ్ లైసెన్స్ హెూ ల్డర్స్, మార్కెటింగ్ సొసైటీ సంఘాల అధ్యక్షులు హాజరై జనరల్ బాడీ సమావేశాన్ని విజ యవంతం చేయాలని ఆయన కోరారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దుండుగల మల్లయ్య

నవతెలంగాణ -తాడ్వాయి



ఏప్రిల్ 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దండగల మల్లయ్య, కార్యదర్శి పోగు నాగేష్ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి, జిల్లా అధ్యక్షులు కాకులమారి లక్ష్మణరావు ఆధ్వర్యంలో రజతోత్సవ సభ ఉంటుందని, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరుకాన్నుట్లు తెలిపారు. మండలంలోని మండల కమిటీ సభ్యులు, పీఏసిఎస్ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, మాజీ ఆత్మకమిటి చైర్మన్, మండల ముఖ్యనాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పత్తికుంటతండాలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే



నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని అబ్బాయిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని పత్తికుంటతండాలో మూడు నెలల నుండి వీధిలైట్లు వెలగటంలేదని, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని, వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గ్రామశాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య అధికారులను కోరారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై బృందం సభ్యులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ మూడు నెలల నుండి ఈ తండాలో రెండు బజారులకు వీధిలైటు జరగక చిమ్మ చీకటి ఉన్నట్లు తండావాసులు మా దృష్టికి తీసుకొచ్చారని ఆయన తెలిపారు. తండాలో ఒక బజారుకు సీసీ రోడ్డు లేదని దానిని నిర్మించాలని కోరారు. ప్రభుత్వ అధికారులు, జీపీ సిబ్బంది తండాపై సవతితల్లి ప్రేమ చూపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా సైడ్ కాలువలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నందిపాటి వెంకన్న ,జిన్న లచ్చయ్య ,సీనియర్ నాయకులు ఎర్ర వెంకన్న ,తండావాసులు జాటోత్ బుజ్జి, జాటోత్ కవిత ,జాటోత్ కాంతి, బుజ్జి కౌసల్య ,నీల, సమత, ఉమ తదితరులు ఉన్నారు.



సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-గూడూరు

బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సహ కారంతో ముఖ్యమంత్రి సహాయ నిధుల నుండి వచ్చిన చెక్కులను గురువారం నాయకులు అందజేశారు. మండలంలోని దామరవంచ, లక్ష్మీతండ, కోపుల్‌తండా, బోల్లెపల్లి, గుండంగా, గ్రామాలకు రెండు లక్షల రూపాయల చెక్కలను బాధితులకు వేరువేరుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండీ యాకుబ్ పాషా, కన్నబోయిన వెంకన్న, బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ, మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ,మండల మల్లేష్, దామరవంచ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షులు నూనావత్ శీను ,మాజీ ఎంపీటీసీ బోడ భాస్కర్, దారావతు మంజ సంపంగి వెంకన్న,మండల యువ నాయకులు దారావతు రమేష్, వాంకుడోత్ చందు, కుర్ర నవీన్, బానోతు రవి, మాలోతు వీరేష్,బానోతు మోహన్ పాల్గొన్నారు.



శివాజీ మహారాజ్ 345వ వర్ధంతి

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలో సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ 345వ వర్ధంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య హాజరై మాట్లాడుతూ శివాజీ మార్గంలో యువత ముందుకెళ్లాలన్నారు శివాజీ విద్య వీరుడు విద్య తంతాలలో మాత్రమే కాకుండా పాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రధాన్యుడు మంత్రి మండలి విధానం విదేశం విదేశాంగ విధానం పటిష్టమైన గూడాచారి వ్యవస్థ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. శివాజీ మహారాజ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మోకాళ్ల వెంకన్న, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వీరస్వామి, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



బండి రజనీకుమార్‌కు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

హసన్‌పర్తి మండల బీఆర్‌యస్ పార్టీ మండల అధ్యక్షులు బండి రజినీకుమార్ తల్లి సారమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం పర్వతగిరి మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ సర్పంచ్ వర్కాల రమేష్,బీ ఆర్ ఎస్ యస్ నాయకులు దామెర సారంగ పాణి, దామెర రజినీకాంత్, దండు అశోక్, దావ రవి, దండ్రి శ్రీనివాస్ తదితరులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

గుండెపూడి గ్రామ సమస్యలను పరిష్కరించాలి

-ప్రభుత్వ విప్ సీపీఐ(ఎం) వినతి

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని గుండెపూడి గ్రామంలో పెండింగ్లో ఉన్న గ్రామ సమస్యలను పరిష్కరించాలని, సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం గ్రామ సమస్యల మీద స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం విప్, జాటోత్ డాక్టర్ రామచంద్ర నాయక్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం విలేకరుల సమావేశంలో పాల్గొని మధు సమస్యలు ఒక్కొక్కటిగా ఎమ్మెల్యేకు వివరించారు. గ్రామంలో మంచినీటి ఎద్దటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. గ్రామంలో గ్రంథాలయం, పశువైద్య శాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈజీఎస్ కింద వచ్చిన గుండెపుడి నుండి సుబ్లేడ్ వెళ్లే రోడ్డును పూర్తి చేయాలని కోరారు. మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను సపరేట్ వేయాలని, ఎస్సీ కాలనీ,ఎస్టీ కాలనీలకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిరుపయోగంగా ఉన్న జీపీ కార్యాలయాన్ని త్వరగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించలేని ఎడల దశల వారీగా ఉద్యమం చేస్తారని వారు ఎమ్మెల్యేకు వివ రించారు. అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే రామచంద్రనాయక్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అల్లు శ్రీనివాస్‌రెడ్డి, బయ్య సురేష్, ఇమాంసబ్, వడ్లకొండ ఉప్పలయ్య పాల్గొన్నారు



-అంగన్వాడీలకు రూ:18వేల జీతమివ్వాలి

ఎన్నికల్లో మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా అంగన్వాడీలకు కనీస వేతనం రూ.18వేలు జీతం ఇవ్వాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) సభ్యురాలు పి అనిత రాణి, ఎస్ మంగమ్మ, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్‌ను కోరారు. మరిపెడ మండలం తానంచర్ల గ్రామ పర్యటనలో భాగంగా శనివారం ఆయన పాల్గొన్నారు. సభ అనంతరం అంగన్వాడీ టీచర్లు ఎమ్మెల్యేకు అంగన్వాడి లేకపోతే సమస్యలపై వినతి పత్రం ద్వారా తెలిపారు.పెండింగ్‌లో ఉన్న టీఏడీఏలను వెంటనే చెల్లించాలని, మే నెల మొత్తం అంగన్వాడి సెంటర్లకు సెలవు ప్రకటించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వివరించారు.

తెలంగాణ రాష్ట్రంలో బుల్డోజురుల ప్రభుత్వం

- అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్రంలో మరో బుల్డోజురులప్రభుత్వం నడుస్తుందని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎం.డి. అమీర్ అన్నారు. వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపు లో భాగంగా చలో సెక్రటేరియట్‌కి బయలుదేరిన ఎస్.ఎఫ్.ఐ,ఏఐ ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘ నాయకులను గురు వారం అక్రమంగా అరెస్ట్ చేసి తొర్రూరు పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా బందు మహేందర్, ఎం.డి అమీర్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుంటే పోలీసులు



అక్రమంగా అరెస్టులు చేస్తున్నారన్నారు అని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో బుల్డోజు రులను పెట్టి మూగజీవాల ప్రాణాలు తీస్తున్నారు అన్నారు. అరెస్ట్ అయిన వారిలో ఏఐఎస్ఎఫ్, ఎస్.ఎఫ్.ఐ తొర్రూరు మండల నాయకులు ఆకాశ్, మహేష్ తదితరులు ఉన్నారు.



ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలి

శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలి అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం లోని వడ్లకొండ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజ స్థంభ,హెూమం కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వత గిరి సొసైటీ ఛైర్మెన్ యం. మనోజ్ కుమార్‌గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,మాజీ సర్పంచ్‌లు ఆమడగాని రాజు యాదవ్, చిన్నపాక శ్రీనివాస్, నాయకులు వేల్పుల శ్రీనివాస్ దుర్గారావు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ముఖాల్లో చెరగని చిరునవ్వు

నవతెలంగాణ-మహదేవపూర్

సామాన్యులకి కూడా సన్న బియ్యం అందించి గుండెలో పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ మరో అధునాతమైన పథకాన్ని ఆవిష్కరించి పేదల ముఖాలలో చెరగని చిరునవ్వు లని అందించిందని బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి భాస్కర వెంకట రమణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. సంపన్నులవే అనుకున్న సన్న బియ్యం సామాన్యులకి కూడా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా రాష్ట్ర ప్రభు త్వం కే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పై అదనంగా వేల కోట్ల రూపా యల భారం పడు తున్న ప్రజా సంక్షేమం కోసం భరి స్తుందన్నారు. మిల్లర్ల అక్ర మాలకు తెరదించి అడ్డుకట్ట వేసిందన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలించి సొమ్ము చేసు కున్న అక్రమార్కులపై కొరడా ఝులిపించనుందని అన్నారు.



విగ్రహప్రతిష్ట ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

-యాదవుల కులదేవతకు నూతన ఆలయ నిర్మాణం

-గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని రాంపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి ఆలయంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఆహ్వాన పత్రికను గురువారం ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 9 నుండి 13వ తారీకు వరకు వేద పండితులు బ్రహ్మశ్రీ అప్పి రవిశంకర్‌శర్మ ఆధ్వర్యంలో వేద పండితులతో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలను నిర్వ హించన్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ కొమ్ము నరేష్,కొమ్ము చంద్రశేఖర్,కోడి శ్రీకాంత్, వల్లపు లింగయ్య, కొమ్ము లింగయ్య, కొమ్ము ఉప్పలయ్య, కొమ్ము ఐలయ్య,కోడి మహేష్ పాల్గొన్నారు.

మద్యం మత్తులో భర్తను హతమార్చిన భార్య

సిఐ శ్రీనివాస్,ఎస్ఐ తాజుద్దీన్ వెల్లడి

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

ఏటూరు నాగారం మండలంలోని రొయ్యూరు గ్రామానికి చెందిన మండపు సమ్మయ్యను ఆయన భార్య స్వప్న మద్యం మత్తులో హత్య చేసిందని సిఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్లు వెల్లడించారు. వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితురాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. భార్య భర్తలు మద్యానికి బానిసై ప్రతిరోజు గొడవ పడుతూ ఉండేవారన్నారు. ఈ క్రమంలో హత్యకు దారి తీసిందన్నారు. చెడు అలవాట్లకు మద్యానికి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి లాంటిమత్తు పదార్థాలు. గుడుంబా మహమ్మారిని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాలు, గుడుంబా విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సన్న బియ్యం పథకం చారిత్రాత్మకం

వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

నవతెలంగాణ-పర్వతగిరి



తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకంగా చరిత్రలో నిలిచిపోతుందని వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య అన్నారు. మండల కేంద్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇచ్చే సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదల ఆకలి తీర్చేందుకు దేశంలోనే మొట్ట మొదటిసారిగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నందున సీఎం రేవంత్ రెడ్డి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందని కొనియాడారు. తెల్ల రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణిలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాలని, పేద ప్రజల కడుపు నింపాలనే ఉద్దేశ్యంతో పేద ప్రజలకు రేషన్ షాప్‌ల ద్వారా ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చరిత్రత్మాకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్ నాయక్,పౌర సరఫరాల శాఖ అధికారులు,పంచాయతీ కార్యదర్శి ఎస్. రఘు, స్థానిక ప్రజా ప్రతినిధులు డీలర్లు , నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

నేడు పరకాలలో మెగా జాబ్ మేళా

నవతెలంగాణ-పరకాల

నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను శుక్రవారం పరకాలలోని లలిత కన్వెన్షన్ హాలులో నిర్వహిస్తున్నారు. ఈ మెగా జాబ్ మేళాకు 50 కి పైగా కంపెనీలు నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగాకాశాలను కల్పించేందుకు వస్తున్నాయి. ఈ మెగా జాబ్ మేళా ద్వారా 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. జీరో టూ పీజీ వరకూ నిరుద్యోగ యువతి యువకులు ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఈ మెగా జాబ్ మేళా నిరుద్యోగులకు ఒక సువర్ణ అవకాశం అని పేర్కొన్నారు. పరకాల లలిత కన్వెన్షన్ హాలులో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఈ మెగా జాబ్ మేళా ప్రారంభమవుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలను కల్పించేందుకే ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.



సెంట్రల్ యూనివర్సిటీ భూములకు వేలం పాట వేయడం సరికాదు

నవతెలంగాణ-నర్సంపేట

సెంట్రల్ యూనివర్సింటీ భూములకు ప్రభుత్వం వేలం పాట వేసి అమ్మకం చేయడం సరికాదని ఏబీఎస్ఎఫ్ జిల్లా కారదర్శి బొట్ల నరేష్ అన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో నరేష్ మట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకం చేయాలనే ఆలోచన విరమించుకోవాలన్నారు. భూములను రక్షించుకొనేందుకు విద్యార్థులు పోరాడితుంటే పోలీసులు లాఠీఛార్జ్ చేసి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే భేషరత్తుగా విడుదల చేయాలన్నారు. ఈ సందర్భంగా ఈశ్వర్, రాజేష్, చింటూ, నాగరాజు, ప్రమోద్, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

వ్యవసాయ అధికారిటి ప్రశాంత్ కుమార్

నవతెలంగాణ-పర్వతగిరి

రాబోవు రెండు రోజులు వర్ష సూచన మన జిల్లాకు మరియు వర్ధన్నపేట డివిజన్లోని 5 మండలాలకు ఉన్నందున రైతులు అప్ర మత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారి టి.ప్రశాంత్ కుమార్ గురు వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోత దశలో ఉన్నటువంటి మొక్కజొన్న, వరి ఇతర పంటల కోత మరొక రెండు రోజులు వాయిదా వేసుకోవాలని చెప్పారు. ఒకవేళ కోసిన మొక్కజొన్న, వరి ఇతర ఉత్పత్తులను ఇళ్లల్లో జాగ్రత్తగా, తడవకుండా భద్రపరచులోవాలని తెలిపారు.ఒకవేళ కల్లాలలో ఉన్నచో వాటిని పకడ్బందీగా, జాగ్రత్తగా, టార్పాలిన్లతో తగువిధంగా భద్రపరచుకోగలరని తెలిపారు.

ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవివ్వాలి

నవతెలంగాణ-నెక్కొండ

ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి ప్రజా ప్రభుత్వంలో మంత్రి పదవివ్వాలని నెక్కొండ సోషల్ మీడియా మండల కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి కోరారు. నెక్కొండలో మీడియాతో తిరుపతిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ బలానికి దొంతి మాధవరెడ్డి కృషి చేశారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోని మంత్రి పదవులను భర్తీ చేస్తున్న నేపథ్యంలో మాధవరెడ్డికి మంత్రి పదవివ్వాలని సీఎం రేవంత్, పార్టీ అధ్యక్షులు మహేష గౌడ్ రాహుల్ గాంధీని కోరారు.

దొడ్డి కొమురయ్యను స్ఫూర్తిగా తీసుకోవాలి

- 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి

నవతెలంగాణ కాశిబుగ్గ



తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యను స్ఫూర్తిగా తీసుకోవాలని 40వ డివిజన్ కార్పొరేటర్, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరుపల్ల రవి అన్నారు. గురువారం దొడ్డి కొమురయ్య 98వ జయంతి ఉత్సవాలను 40వ డివిజన్ డీకే నగర్ లో అభివద్ధి కమిటీ అధ్యక్షుడు కుండే రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా కార్పొరేటర్ మరుపల్లి రవి ముఖ్య అతిథిగా హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య మరణంతో తెలంగాణ రాష్ట్రమంతా అగ్నిజ్వాలలై రజాకారులతోపాటు వారికి తొత్తులుగా వ్యవహరించిన దొరల అరాచకాలను, పెట్టి చాకిరిని ప్రజలు ఎదిరించారని అన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా చేపట్టడం అభినందనీయం అన్నారు. ఉర్సు చెరువు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య పేరు పెట్టుకోవడం వల్ల నిత్యం ఆయన్ను స్మరించుకున్న వాళ్ళమవుతామన్నారు. అనంతరం ప్రజలకు పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీకే నగర్ కార్యదర్శి పోలేపాక మల్లేశం కోశాధికారి కుండె కుమార్ స్థానిక నాయకులు వనం కుమార్, మరుపల్ల గౌతమ్, పోలేపాక రాజన్ బాబు, శెట్టి మోహన్, గజ్జి సాంబయ్య చీర రమేష్, దాసరి రాజు, ప్రశాంత్, రాజు, సాయినాథ్, అమర్, నరసింహ, కవిత, రమ, విజయ, సర్వేశం పాల్గొన్నారు.



నూతన వధూవరులకు ఎర్రబెల్లి ఆశీర్వాదాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చౌటపల్లి గ్రామ పరిధిలోని హట్యతండా గ్రామపంచాయతీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త బాధావత్ రవి కూతురి వివాహ వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో పర్వతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్,కల్లెడ మాజీ సర్పంచ్‌లు చిన్నపాక శ్రీనివాస్ నాయకులు చిన్న మాధవరావు, వెంకట్రాం పాల్గొన్నారు.



నారాయణరావుకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు గ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మేనత్త తక్కలపెల్లి సుభద్ర దేవి అనారోగ్యంతో మరణించగా గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ వారి నివాసానికి వెళ్లి మతురాలి కుటుంబ సభ్యులు నారాయణ రావు, భాస్కర్ రావు, వరదరాజేశ్వర్ రావు లను కలిసి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు స్థానిక తహసీల్దార్ టి.వెంకటస్వామి, ఎంపిడిఓ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మాసాని సువర్ణ, ఏనుగల్లు గ్రామపంచాయతీ కార్యదర్శి జి.యాకుబ్ నాయక్ మరియు తక్కలపెల్లి వేంకటేశ్వర రావు,భిక్షపతి, బోడ ఈర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలు

రాష్ట్ర హౌసింగ్ ఎండీ విపి గౌతమ్

రాష్ట్ర వ్యాప్త అదనపు కలెక్టర్లు మున్సిపల్ కమిషనర్‌లతో దశ్యమాధ్యమం ద్వారా సమీక్ష

నవతెలంగాణ-వరంగల్

పారదర్శకం గా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపి క జరగాలని రాష్ట్ర హౌసింగ్ ఎండి విపి గౌతమ్ అన్నారు.బుధవారం రాష్ట్ర వ్యాప్త అదనపు కలెక్టర్లు మున్సిపల్ కమిషనర్ లు ఎంపిడిఓ లతో హైదరాబాద్ నుండి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక లో పాటించాల్సిన విధి విధానాల పై దశ్య మాధ్యమం ద్వారా నిర్వహించిన సమీక్ష సమావే శం లో సూచించారు. బల్దియా ప్రధాన కార్యాల యం నుండి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు.ఈసందర్భం గా ఏం డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హులైన లబ్ధిదారులను ఎంపికలు జరిగినప్ప టికీని మరో మారు పక్కా గా నిర్ధారించి జాబితా తయారు చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో ప్రక్రియ మొదలైందని అర్బన్ ప్రాంతాల్లో ప్రారంభించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రవీందర్, రాజేశ్వర్, టిఎంసి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బండి రజనీకుమార్‌కు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

హసన్‌పర్తి మండల బీఆర్‌యస్ పార్టీ మండల అధ్యక్షులు బండి రజినీకుమార్ తల్లి సారమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం పర్వతగిరి మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ సర్పంచ్ వర్కాల రమేష్,బీ ఆర్ ఎస్ యస్ నాయకులు దామెర సారంగపాణి, దామెర రజినీకాంత్, దండు అశోక్, దావ రవి, దండ్రి శ్రీనివాస్ తదితరులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



పోలీసులకు సెల్‌ఫోన్ బాధితుల కృతజ్ఞతలు

నవతెలంగాణ-నెక్కొండ

పలు కారణాల రీత్యా సెల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు రెండున్నర లక్షల విలువైన 14సెల్ ఫోన్లను గురువారం నెక్కొండ పోలీసులు బాధితులకు అంద జేశారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నెక్కొండ మండలంలో మొబైల్ ఫోన్లో పోయిన వారి దగ్గర నుంచి దరఖాస్తులు తీసుకొని వాటిని సిఈఐఆర్ పోర్టల్ ద్వారా కనుకొని బాధితులకు అందజేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. మొత్తం 14ఫోన్లను విలువ సుమారు రూ.2.50 లక్షలు ఉం టుంద న్నారు. ఫోన్లను కనుగొనడంలో ప్రతి భ కనబరిచిన కానిస్టేబుల్‌లో మంజుల, నరే ష్‌లను ఉన్నతాధికారులు అభినందించారు.



మృతురాలి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-వర్ధన్నపేట

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన గాడిపెల్లి ఎల్లమ్మ (92) మృతి చెందిన విషయం తెలుసుకున్న పాక్స్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా మృతదేహన్ని సంద ర్శించి వారి కుటుంబాన్ని పరా మర్శించారు. నిరుపేద కుటుంబానికి దహణసంస్కారాలకు రూ.4000 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కారోబార్ రమేష్, యాదగిరి, రవీందర్, స్వామి, రాజబాబు,వెంకన్న శంకరయ్య, స్వామి, బ్రహ్మాచారీ గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు సన్న బియ్యం పంపిణీ

నవతెలంగాణ-మల్హార్ రావు(కాటారం)

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని శు క్రవారం కాటారంలో రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుచే శుక్రవారం ప్రారంభిస్తారని కాటారం మండల తహసీల్దార్ నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహశీల్దార్ కోరారు.